http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

గురువారం 19 సెప్టెంబర్ 2024

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5    వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad




## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828


## జమిలీ ఎన్నికల దిశగా
# అడుగులు



- 'వన్ నేషన్... వన్ ఎలక్షన్' ప్రతిపాదనకు కేంద్ర కేబినెట్ ఆమోదం!
- కేంద్ర కేబినెట్ ముందుకు రామ్‌నాథ్ కోవింగ్ కమిటీ సిఫార్సులు
- కేబినెట్ ఆమోదం తెలిపినట్టు చెబుతున్న కేంద్ర ప్రభుత్వ వర్గాలు
- త్వరలోనే బిల్లు పార్లమెంట్ ముందుకు వెళ్లే అవకాశం
- లోక్‌సభ ఎన్నికలు అన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరుగుతాయి
- ఆ తర్వాత 100 రోజుల్లోగా నగర, పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలనేది ప్రతిపాదనగా ఉంది

-3లో



# ప్రతి ఒక్కరికి ఉపాధి అవకాశం

- కొత్త పాలసీని ప్రకటించిన రేవంత్
- 'చాలామంది విద్యార్థుల్లో డిగ్రీలు ఉన్నా పరిశ్రమలకు తగిన నైపుణ్యం ఉండడం లేదు
- విద్యార్థుల్లో స్కిల్ అప్‌గ్రెడేషన్ చేయడానికి కృషి చేస్తున్నాం.
- ఐటీ, ఫార్మా అభివృద్ధికి కాంగ్రెస్ ఎంతో కృషి చేసింది
- ప్రతి ఏడాది లక్షల మంది ఇంజినీరింగ్ విద్యార్థులు బయటకు వస్తున్నారు
- అందరికీ ఉపాధి కల్పించేలా చర్యలు చేపడుతున్నాం
- పార్టీలకతీతంగా అభివృద్ధి ఫలాలు..
- రాష్ట్ర ప్రయోజనాల విషయంలో తగ్గం: రేవంత్

హైదరాబాద్

కాంగ్రెస్ సర్కార్ పార్టీలకతీతంగా అభివృద్ధి ఫలాలను అందజేస్తోందని సీఎం రేవంత్ పేర్కొన్నారు. ప్రతి విద్యార్థికీ ఉపాధి కల్పించే విధంగా రాష్ట్రంలో పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ శిల్పకళా వేదికలో ఎంఎస్ఎంఈ పాలసీ - 2024ని బుధవారం విడుదల చేశారు. 'చాలామంది విద్యార్థుల్లో డిగ్రీలు ఉన్నా పరిశ్రమలకు తగిన నైపుణ్యం ఉండడం లేదు. విద్యార్థుల్లో స్కిల్ అప్‌గ్రెడేషన్ చేయడానికి కృషి చేస్తున్నాం. నూతన విధానాలు రూపకల్పన చేయకుండా రాష్ట్రం అభివృద్ధి చెందదు. పరిశ్రమలకు గత ప్రభుత్వం ఇచ్చిన సబ్సిడీలను చెల్లిస్తాం. కొవిడ్ వ్యాక్సిన్ తయారీలో కూడా తెలంగాణ ముందుంది. ఐటీ, ఫార్మా అభివృద్ధికి కాంగ్రెస్ ఎంతో కృషి చేసింది. ప్రతి ఏడాది లక్షల మంది ఇంజినీరింగ్ విద్యార్థులు బయటకు వస్తున్నారు. అందరికీ ఉపాధి కల్పించేలా చర్యలు చేపడుతున్నాం.' అని సీఎం పేర్కొన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు ఓూఓఇలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని రేవంత్ తెలిపారు. 'రాష్ట్ర సంపదను పెంపొందించాలనే ఎంఎస్ఎంఈ పాలసీ-2024ను ఆవిష్కరించాం. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు మంత్రి శ్రీధర్ బాబు - మిగతా3లో



## పదిహేను రోజుల్లో నేల మట్టం చేయాలి

- బీఆర్ఎస్ పార్టీకి షాక్ ఇచ్చిన హైకోర్టు
- నల్గొండలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని కూల్చేయాలని హైకోర్టు ఆదేశం
- కూల్చివేతలకు 15 రోజుల గడువు విధింపు
- బీఆర్ఎస్ కు రూ. 1 లక్ష జరిమానా

హైదరాబాద్

బీఆర్ఎస్ పార్టీకి తెలంగాణ హైకోర్టు పెద్ద షాకిచ్చింది. నల్గొండలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని కూల్చేయాలని ఆదేశించింది. కూల్చివేతలకు 15 రోజుల గడువు కూడా విధించింది. అనుమతి లేకుండా నిర్మించిన బీఆర్ఎస్ ఆఫీస్‌ను కూల్చేయాలని తెలంగాణ హైకోర్టు అధికారులను ఆదేశించింది. నల్గొండలోని ఆఫీస్‌ను పదిహేను - మిగతా3లో

## ప్రతి వారం పార్టీ కార్యాలయానికి మంత్రులు రావాల్సిందే



- టీపీసీసీ చీఫ్ సరికొత్త నిర్ణయం.. ఇకపై వారానికి రెండు సార్లు
- విధి విధానాలను, మంత్రుల షెడ్యూల్‌ను రూపొందించాలని గాంధీ భవన్ సిబ్బందికి టీపీసీసీ చీఫ్ ఆదేశాలు
- ప్రతి బుధ, శుక్రవారాలలో ఒక్క మంత్రి.. గాంధీ భవన్‌కు రావాలని మహేష్ సూచన

హైదరాబాద్

రాష్ట్ర మంత్రులకు సంబంధించి టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సరికొత్త నిర్ణయం తీసుకున్నారు. ఇకపై వారానికి రెండు రోజులు మంత్రులు గాంధీభవన్‌కు వచ్చేలా ప్రణాళిక రూపొందించారు. ఆ మేరకు విధి విధానాలను, మంత్రుల షెడ్యూల్‌ను రూపొందించాలని గాంధీ భవన్ సిబ్బందికి టీపీసీసీ చీఫ్ ఆదేశాలు జారీ చేశారు. టీపీసీసీ అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్ పదవీ బాధ్యతలు స్వీకరించిన - మిగతా3లో



## జమిలి ఎన్నికలు దేశంలో సాధ్యం కావు

- కేంద్రం ప్రతిపాదనను ఎవరు అంగీకరించరు
- దేశంలోని సమస్యలను పక్కదారి పట్టించేందుకే జమిలి ఎన్నికల ప్రస్తావన తెస్తున్నారు
- ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎప్పుడు ఎన్నిక వస్తే అప్పుడు నిర్వహించాల్సిందే
- జమిలి ఎన్నికను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది"
- జమిలి ఎన్నికలపై కాంగ్రెస్ ఘాటు రియాక్షన్


## అంకెలు ఎప్పుడూ అబద్ధం చెప్పవు

- కేసీఆర్ సాధించిన విజయాలు ఎప్పటికీ చెదిరిపోవు
- అన్ని రంగాల్లోనూ దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలిచింది
- జాతీయ సగటు కంటే అధిక తలసరి ఆదాయాన్ని నమోదు చేసిన రాష్టంగా తెలంగాణ నిలిచిందని స్వయంగా కేంద్రమే పేర్కొంది
- అన్ని రంగాల్లో తెలంగాణను అగ్రగామిగా నిలపారు అనడానికి ఇది నిరూపిస్తుంది



హైదరాబాద్

కేసీఆర్ హయాంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిచిన సంగతి తెలిసిందే. అన్ని రంగాల్లోనూ దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలిచింది. జాతీయ సగటు కంటే అధిక తలసరి ఆదాయాన్ని నమోదు చేసిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని స్వయంగా కేంద్రమే పేర్కొంది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. బీఆర్ఎస్ పాలనలో - మిగతా3లో



## కరోనాలో కొత్త వేరియంట్

- 27 దేశాలకు వ్యాప్తి
- కొత్తగా ఎక్స్ఈసీ వేరియంట్
- జర్మనీలో గుర్తింపు
- యూరప్ దేశాల్లో వ్యాప్తి

# జమిలీ ఎన్నికల దిశగా అడుగులు



**న్యూఢిల్లీ :** జమిలీ ఎన్నికలు నిర్వహించాలన్న పట్టుదలతో ఉన్న కేంద్రం మరో ముందడుగు వేసింది. ఈ అంశంపై గతంలో నియమించిన మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ కమిటీ నివేదికను ఆమోదిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ నివేదికను గతంలో రాష్ట్రపతికి కోవింద్ సమర్పించారు. ఇందులో వన్ నేషన్, వన్ ఎలక్షన్ విధానాలకు అనుకూలంగా సిఫారసులు చేశారు. తర్వాత పార్లమెంట్ సమావేశాల్లో ఈ అంశంపై బిల్లు పెట్టి ఆమోదింప చేసుకుంటే.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. 'వన్ నేషన్.. వన్ ఎలక్షన్' ప్రతిపాదనకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపినట్టు సమాచారం. 'ఒకే దేశం, ఒకే ఎన్నికలు' అంశంపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి కమిటీ తన నివేదికను నేడు కేంద్ర మంత్రివర్గం ముందు ఉంచినట్టు కేంద్ర ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. పార్లమెంట్ శీతకాల సమావేశాల్లో ఈ మేరకు బిల్లును కూడా ప్రవేశపెట్టవచ్చని కథనాలు వెలువడుతున్నాయి. ఈ ప్రతిపాదన చట్టంగా మారితే లోక్‌సభ ఎన్నికలు అన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరుగుతాయి. ఆ తర్వాత 100 రోజుల్లోగా నగర, పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలనేది ప్రతిపాదనగా ఉంది.

**కమిటీ సిఫార్సులు ఇవే...**

మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని 'వన్ నేషన్, వన్ ఎలక్షన్' కమిటీ ఈ ఏడాది మార్చి 15న రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు తన నివేదికను అందజేసింది. లోక్‌సభ, అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలని సిఫారసు చేసింది. సిఫారసుల అమలును పరిశీలించేందుకు 'కార్యాచరణ బృందాన్ని' ఏర్పాటు చేయాలని కూడా కమిటీ ప్రతిపాదన చేసింది. ఏకకాల ఎన్నికలు నిర్వహించడం ద్వారా వనరులను ఆదా చేయవచ్చని, తద్వారా అభివృద్ధి, సామాజిక ఐక్యతను పెంపొందించవచ్చని సూచించింది. వన్ నేషన్... వన్ ఎలక్షన్ ప్రక్రియతో ప్రజాస్వామ్య పునాదులను బలోపేతం చేయవచ్చునని, ఈ విధానం దేశ ఆకాంక్షలను సాకారం చేయడంలో తోడ్పడుతుందని అభిప్రాయపడింది. రాష్ట్ర ఎన్నికల అధికారులతో సంప్రదింపులు జరిపి ఎన్నికల సంఘం ఉమ్మడి ఎలక్టోరల్ రూల్, ఓటర్ ఐడీ కార్డులను సిద్ధం చేయాలని కమిటీ సిఫార్సు చేసింది. ప్రస్తుతం లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తుండగా.. మున్సిపాలిటీలు, పంచాయతీల వంటి స్థానిక సంస్థల ఎన్నికలను రాష్ట్ర ఎన్నికల కమిషన్లు నిర్వహిస్తున్నాయి. రామ్‌నాథ్ కోవింద్ కమిటీ మొత్తం 18 రాజ్యాంగ సవరణలను సిఫారసు చేసింది. వీటిలో చాలా వరకు రాష్ట్రాల అసెంబ్లీల ఆమోదం అవసరం లేదు. అయితే కొన్ని రాజ్యాంగ సవరణ బిల్లులకు రాష్ట్రాల అసెంబ్లీలు కూడా ఆమోదం తెలిపాల్సి ఉంది. వీటిని పార్లమెంటు కూడా ఆమోదించాల్సి ఉంటుంది.

**వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్**

కాగా, వన్ నేషన్ వన్ ఎలక్షన్ ప్రతిపాదనను సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తులు, హైకోర్టు న్యాయమూర్తులతో పాటు మొత్తం 32 పార్టీలు, ప్రముఖ న్యాయమూర్తులు సమర్థించారని రామ్‌నాథ్ కోవింద్ కమిటీ పేర్కొంది. అయితే కాంగ్రెస్ పార్టీ సహా 15 పార్టీలు వన్ నేషన్.. వన్ ఎలక్షన్ ప్రతిపాదనను వ్యతిరేకిస్తున్నాయి.

# జమిలి ఎన్నికలు దేశంలో సాధ్యం కావు



**ఢిల్లీ :** ఒకే దేశం ఒకే ఎన్నిక విధానం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని కాంగ్రెస్ విమర్శించింది. జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ బుధవారం ఆమోదం తెలిపిన విషయం విదితమే. దీనిపై ప్రధాన ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ స్పందించింది. జమిలి ఎన్నికలు దేశంలో సాధ్యం కావని పేర్కొంది. కేంద్ర ప్రతిపాదనను అంగీకరించడానికి ఎవరూ సిద్ధపడరని అభిప్రాయం వ్యక్తం చేసింది. ఈ మేరకు కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే బీజేపీపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆయన మాట్లాడుతూ.. " జమిలి ఎన్నికలు దేశంలో సాధ్యం కావు. కేంద్రం ప్రతిపాదనను ఎవరు అంగీకరించరు. దేశంలోని సమస్యలను పక్కదారి పట్టించేందుకే జమిలి ఎన్నికల ప్రస్తావన తెస్తున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎప్పుడు ఎన్నిక వస్తే అప్పుడు నిర్వహించాల్సిందే. జమిలి ఎన్నిక ప్రజాస్వామ్య వ్యవస్థలో నడవదు. జమిలి ఎన్నికను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది" అని ఖర్గే స్పష్టం చేశారు. అయితే.. ఆ పార్టీ విమర్శలపై బీజేపీ మండిపడుతోంది.


**త్వరలో పార్లమెంటులో బిల్లు..**

కేంద్ర ప్రభుత్వం జమిలీ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వన్ నేషన్ వన్ ఎలక్షన్‌పై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీ ఇచ్చిన నివేదికను కేబినెట్ బుధవారం మధ్యాహ్నం ఆమోదించింది. రానున్న శీతాకాల సమావేశాల్లో పార్లమెంటు ఉభయ సభల్లో బిల్లు ప్రవేశపెట్టనుంది.

**8 మంది సభ్యులతో కమిటీ..**

కేంద్ర సర్కార్ వన్ నేషన్ – వన్ ఎలక్షన్ ప్రతిపాదన కోసం రామ్‌నాథ్ కోవింద్ సహా 8 మంది సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసింది. ఇందులో లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించే అవకాశాలపై కమిటీ సభ్యులతో రామ్‌నాథ్ కోవింద్ చర్చించారు. ఎన్నికలకు సంబంధించి అన్ని పార్టీల అభిప్రాయాలను, రాష్ట్రాల సవాళ్లను కమిటీ పరిశీలించింది. సుదీర్ఘ చర్చోపచర్చల అనంతరం రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.

# మరోసారి అమెరికాకు మోడీ
# ప్రధానిని కలుస్తానంటున్న బైడన్



**న్యూఢిల్లీ :** అగ్రరాజ్యం అమెరికాలో అధ్యక్ష పదవి కోసం ఓ రేంజ్ లో పోటీ జరుగుతోంది. మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ .. కమలా దేవి హారిస్ ల మధ్య మాటల యుద్ధం కూడా ఓ రేంజ్ లో సాగుతోంది. తాజాగా డోనాల్డ్ ట్రంప్ మన దేశం ప్రధాని నరేంద్ర మోడీని అద్భుతమైన వ్యక్తి అంటూ ప్రసంశల వర్షం కురిపించారు. అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మిచిగాన్‌లో జరిగిన ర్యాలీలో ప్రసంగిస్తూ.. త్వరలో ప్రధాని నరేంద్ర మోడీని కలుస్తానని చెప్పారు. అయితే ర్యాలీలో భారత్ వాణిజ్య విధానాన్ని ట్రంప్ విమర్శించారు.. అదే సమయంలో ప్రధాని మోడీని అద్భుతమైన వ్యక్తి అంటూ కొనియాడారు. వచ్చే వారం మోడీ తనను కలవడానికి వస్తున్నారని ట్రంప్ అన్నారు. వాస్తవానికి ట్రంప్ ఆ దేశ అధ్యక్షుడు కానప్పటికీ.. విదేశీ దేశాధినేతలను కలుస్తూనే ఉన్నారు. జూలైలో ఫ్లోరిడాలో హంగేరియన్ జాతీయవాద ప్రధాన మంత్రి విక్టర్ ఓర్బన్‌ను కూడా కలిశారు. ఈ వారంలో ప్రధాని మోడీ అమెరికాలో పర్యటించనున్నారు.క్వాడ్ సమ్మిట్‌లో పాల్గొనేందుకు ప్రధాని మోడీ డెలావేర్‌లోని విల్మింగ్టన్‌కు వెళ్తున్నారు. ఇది అధ్యక్షుడు జో బిడెన్ స్వస్థలం. క్వాడ్ సమావేశం కూడా ఇక్కడే జరగేటట్లు ప్రతిపాదించబడింది. ఈ సమావేశానికి ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్, జపాన్ ప్రధాని కిషిడా ఫుమియో కూడా హాజరుకానున్నారు. ఈ క్వాడ్‌లో భారతదేశం, జపాన్, ఆస్ట్రేలియా, అమెరికా దేశాలు సభ్యులు. ఇండో–పసిఫిక్ ప్రాంతంలో పెరుగుతున్న చైనా జోక్యాన్ని ఎదుర్కోవడానికి ఈ సంస్థ ఏర్పడింది. అమెరికా అధ్యక్షుడు జో బిడెన్ ఈ క్వాడ్ సమితీ రూపశిల్పి. అధ్యక్షుడిగా ఇదే బిడెన్ చివరి శిఖరాగ్ర సమావేశం.ప్రధాని మోడీ సెప్టెంబర్ 21 నుంచి 23 వరకు మూడు రోజుల పాటు అమెరికాలో పర్యటించనున్నారు. ముందుగా డెలావేర్‌లోని విల్మింగ్టన్‌కు చేరుకుని అక్కడ క్వాడ్ సమ్మిట్‌లో పాల్గొంటారు. దీని తరువాత.. ప్రవాస భారతీయుల సమాజ సమావేశంలో ప్రధాని మోడీ పాల్గొని అక్కడ ప్రసంగించనున్నారు. అనంతరం న్యూయార్క్‌లో జరిగే ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో పాల్గొననున్నారు. సెప్టెంబర్ 22న ప్రవాస భారతీయులను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించనున్నారు. ఈ దయాస్పోరా ఈవెంట్ న్యూయార్క్ శివారులోని యూనియన్‌డేల్‌లో జరగనుంది.. ప్రధాని మోడీ పాల్గొనున్న ఈ సమావేశంలో పాల్గొనేందుకు ప్రవాస భారతీయులు 25,000 మందికి పైగా టిక్కెట్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, సెమీకండక్టర్, బయోటెక్నాలజీ వంటి అధునాతన రంగాలలో భారతదేశం.. జూ మధ్య సహకారాన్ని పెంపొందించడానికి ప్రముఖ జూ కంపెనీల అఖిలతో కూడా మోడీ సమావేశం కానున్నారు. 23వ తేదీన యూఎన్ సమ్మిట్ ఫర్ ది ఫ్యూచర్ కార్యక్రమంలో మోడీ పాల్గొనున్నారు.


# ఈ నెల 21న ఢిల్లీ ముఖ్యమంత్రిగా అతిషి ప్రమాణం!



ఢిల్లీ ముఖ్యమంత్రిగా నియామకమయైన ఆమ్ ఆద్మీ పార్టీ నాయకురాలు అతిషి ఈ నెల 21న ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ప్రమాణస్వీకారంపై భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సమాచారం ఇచ్చారు. అరవింద్ కేజ్రీవాల్ మంగళవారం సీఎం పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అతిషి కొత్తగా సీఎంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. అయితే, ప్రమాణస్వీకారం తేదీని మాత్రం ఆమ్ ఆద్మీ పార్టీ ప్రకటించలేదు. మరో వైపు కొత్త ప్రభుత్వంలో ఎవరికి కేబినెట్‌లో చోటు దక్కుతుందనే చర్చ జోరుగా సాగుతున్నది. కేబినెట్‌లో పాత మంత్రులతో పాటు మరో కొత్త ముఖాలకు సైతం ఛాన్స్ దక్కే అవకాశం ఉందని భావిస్తున్నారు. కేబినెట్‌లో ఖాళీగా ఉన్న పదవులపై ప్రాంతీయ, కుల సమీకరణాలు సమతూకంపై పార్టీ కసరత్తు చేస్తున్నది.

షెడ్యూల్డ్ కులానికి చెందిన ఒకరికి మరొకరికి అవకాశం దక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుత మంత్రివర్గాన్ని మార్చేందుకు సీఎం సానుకూలంగా లేరని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రస్తుత మంత్రులకు మంత్రివర్గంలో చోటు దక్కవచ్చని భావిస్తున్నారు. రెండుబెర్తుల కేబినెట్ బెర్తుల కోసం పలువురు ఎమ్మెల్యేలు రేసులో ఉన్నారు. సోమనాథ్ భారతి, దుర్గేష్ పాఠక్, సంజీవ్ ఝా, దిలీప్ పాండే, మహేంద్ర గోయల్ జనరల్ కేటగిరిలో పోటీలో ఉన్నారు. ఎస్సీ కోటా నుంచి కులదీప్ కుమార్, విశేశ్ రవి, గిరీశ్ సోనీ బరిలో ఉన్నారు. గురువారం నాటికి మంత్రివర్గంపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. రాష్ట్రపతి నుంచి గ్రీన్ సిగ్నల్ లభించడంతో శుక్రవారం నాటికి కొత్త ప్రభుత్వం ప్రమాణస్వీకారం చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ సారి లెఫ్టినెంట్ గవర్నర్ సెక్రటేరియట్‌లోనే ప్రభుత్వం ప్రమాణస్వీకారం చేస్తుందని భావిస్తున్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి శాసనసభా పక్ష నేతగా ఎన్నికైన అతిషి నేతృత్వంలో ఢిల్లీ ప్రభుత్వ తొలి మంత్రివర్గంలో ఢిల్లీ ముఖ్యమంత్రి మహిళా సమ్మాన్ యోజన ఆమోదం తెలిపే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. అక్టోబర్ తొలివారంలో ప్రభుత్వం తొలి కేబినెట్ సమావేశం నిర్వహించనున్నట్లు తెలుస్తున్నది. భేటీలో పలు అంశాలపై చర్చించనున్నారు. ప్రముఖంగా మహిళా సమ్మాన్ యోజనపై చర్చించనున్నారు. పథకం కోసం ఢిల్లీ సర్కారు బడ్జెట్‌లో రూ. 2వేలకోట్లు కేటాయించింది. ఈ పథకంలో ఢిల్లీలో 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు నెలకు రూ. 1000 ఇవ్వాలని నిర్ణయించారు. ఉద్యోగం చేస్తున్నా.. ఇతర ఆర్థిక ప్రయోజనాలు పొందుతున్న వారికి పథకం వర్తించదు. అలాగే, ఢిల్లీ జల్‌బోర్డు బిల్లు మాఫీ సహా ఇతర అంశాలపై చర్చించనున్నారు. ఆప్ పదేళ్ల పాలన తర్వాత సీఎంకు సైతం శాఖలు ఉండనున్నాయి. విద్య, పబ్లిక్ వర్క్‌తో పాటు పలు కీలకమైన శాఖలను తనవద్దే ఉంచుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. ఇంతకు సీఎంగా ఉన్న కేజ్రీవాల్ తన వద్ద ఏ ఒక్కశాఖను ఉంచుకోలేదు. కొంతకాలం జలమండలి బాధ్యతలు చూసినా.. ఆ తర్వాత మరొకరికి అప్పగించారు.

## కరోనాలో కొత్త వేరియంట్



యావత్ ప్రపంచాన్ని వణికించిన కరోనా మహమ్మారి ఇప్పటికీ ఉనికిని చాటుకుంటూనే ఉంది. కోవిడ్–19 వైరస్ ఆ తర్వాత అనేక విధాలుగా రూపాంతరం చెంది, వేరియంట్లు, సబ్ వేరియంట్లుగా వ్యాపిస్తోంది. తాజాగా, కరోనాలో మరో కొత్త వేరియంట్ కలకలం సృష్టిస్తోంది. ఇది 27 దేశాలకు పాకడం పట్ల ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ కరోనా వేరియంట్ ను ఎక్స్ఈసీగా పిలుస్తున్నారు. దీన్ని మొట్టమొదట జర్మనీలో గుర్తించారు. ఇది యూరప్ దేశాల్లో విజృంభిస్తోందని... జర్మనీతో పాటు, బ్రిటన్, నెదర్లాండ్స్, డెన్మార్క్ దేశాల్లో ఈ కొత్త వేరియంట్ పాజిటివ్ కేసులు అత్యధికంగా నమోదవుతున్నాయని గణాంకాలు చెబుతున్నాయి. అయితే, కరోనా వైరస్ లోని ఇతర రకాలతో పోల్చితే ఎక్స్ఈసీ వేరియంట్ వ్యాప్తి చెందే వేగం తక్కువేనని నిపుణులు అంటున్నారు. చలికాలంలో దీని ప్రభావం అధికంగా ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. ఇది ఒమిక్రాన్ వేరియంట్ పరంపరలోనిదే కాబట్టి, వ్యాక్సిన్ తో నివారించవచ్చని తెలుస్తోంది.

## జమ్మూకశ్మీర్‌లో పదేళ్ల తర్వాత అసెంబ్లీ ఎన్నికలు...

భారత్ లో అత్యంత సమస్యాత్మక ప్రాంతం జమ్మూకశ్మీర్ లో పదేళ్ల తర్వాత అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. 2019లో ఆర్టికల్ 370 రద్దు తర్వాత జరుగుతున్న ఎన్నికలు కావడంతో ప్రాధాన్యత సంతరించుకుంది. కశ్మీర్ లోయలో ఇవాళ తొలి విడత పోలింగ్ జరుగుతోంది. పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతున్నట్టు అధికారులు తెలిపారు. మధ్యాహ్నం ఒంటి గంట వరకు 41.17 శాతం పోలింగ్ నమోదైంది. జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో మొత్తం 90 స్థానాలు ఉండగా... తొలి విడతలో 24 స్థానాలకు పోలింగ్ నిర్వహిస్తున్నారు. 24 స్థానాల్లో 219 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. సాయంత్రం 6 గంటలకు పోలింగ్ జరగనుంది. ఉగ్రవాద దాడుల నేపథ్యంలో, జమ్మూకశ్మీర్ వ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. తనిఖీలు ముమ్మరం చేశారు.

## కేజ్రీవాల్ అధికారిక నివాసాన్ని ఖాళీ చేయడంపై ఆప్ కీలక ప్రకటన

**నిన్న రాజీనామా లేఖను సమర్పించిన కేజ్రీవాల్**

**సీఎం అధికారిక నివాసాన్ని, సెక్యూరిటీని వదులుకోనున్న కేజ్రీ**

**ఆతిశీ సీఎంగా ఏర్పడనున్న కొత్త ప్రభుత్వం**



ఢిల్లీ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన కేజ్రీవాల్ తన అధికార నివాసాన్ని ఖాళీ చేస్తున్నారు. కేజ్రీవాల్ వారం రోజుల్లో అధికార నివాసాన్ని ఖాళీ చేస్తున్నట్టు ఆప్ రాజ్యసభ సభ్యుడు సంజయ్ సింగ్ తెలిపారు. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ కు నిన్న రాజీనామా లేఖను సమర్పించిన తర్వాత కేజ్రీవాల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా తనకు లభిస్తున్న అన్ని సదుపాయాలను తాను వదులుకుంటున్నానని చెప్పారని ఆయన వెల్లడించారు. సీఎం హోదాలో తనకున్న సెక్యూరిటీని కూడా వదులుకుంటానని, ఒక సాధారణ పౌరుల్లో ఒకరిగా జీవిస్తానని చెప్పారని అన్నారు. ఆయనపై ఇప్పటికే భౌతికదాడులు జరిగాయని... తన నిర్ణయాన్ని మార్చుకోవాలని కేజ్రీవాల్ ను తాము కోరామని... అయితే తమ విన్నపాన్ని ఆయన అంగీకరించలేదని సంజయ్ సింగ్ తెలిపారు. "ఆరు నెలలు జైల్లో ఉన్నా. జైల్లో ఉన్నప్పుడు నన్ను దేవుడు కాపాడాడు. ఇప్పుడు కూడా దేవుడే కాపాడతాడు" అని తమతో కేజ్రీవాల్ చెప్పారని అన్నారు. అయితే, కేజ్రీవాల్ ఎక్కడుంటారనేది ఇంకా డిసైడ్ చేయలేదని చెప్పారు. మరోవైపు ఆతిశీ నేతృత్వంలో ఆప్ కొత్త ప్రభుత్వం ఏర్పడనుంది.

## చోటా నేతలను రాహుల్ గాంధీపై ఉసిగొల్పుతున్నారు

**కాషాయ పార్టీపై హిమాచల్ సీఎం ఫైర్**




రాహుల్ గాంధీపై కేంద్ర మంత్రి, బీజేపీ నేత రవ్‌నీత్ సింగ్ బిట్టూ ప్రకటనను హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్ సింగ్ సుఖు తీవ్రంగా ఖండించారు. రాహుల్ గాంధీపై బీజేపీ తమ చోటా నాయకులచే అనుచిత వ్యాఖ్యలు చేయిస్తోందని ఆరోపించారు. సుఖ్వీందర్ బుధవారం సిమ్లాలో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. పంజాబ్ నుంచి కాంగ్రెస్ ఎంపీగా ఉండగా రవ్‌నీత్ సింగ్ రాహుల్ గాంధీని పొగుడుతూ పాటలు పాడేవారని గుర్తుచేశారు. ఎంపీ కాకుండానే ఇప్పుడు ఆయన బీజేపీ ప్రభుత్వంలో మంత్రి కాగానే రాజ్యసభ సభ్యత్వం కోసం బీజేపీ దృష్టిని ఆకర్షించేందుకు జాతీయ నేతపై విమర్శలు గుప్పిస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి నేతలను బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అదుపులో పెట్టాలని హితవు పలికారు. ఉత్తరాదిలో కొన్ని రాష్ట్రాల ఎన్నికలు జరుగుతున్న క్రమంలో ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని, ఇది కాషాయ పార్టీ రాజకీయ ఎత్తుగడలో భాగమేనని దుయ్యబట్టారు. కాగా, కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీపై కేంద్ర మంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టూ చేసిన వ్యాఖ్యలపై యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు భగ్గుమన్నారు. కేంద్ర మంత్రి ఇంటి ఎదుట యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు బుధవారం ఆందోళన చేపట్టారు. మంత్రి ఇంటి ముట్టడికి ప్రయత్నించిన కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బీజేపీ నేతలు రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని కాంగ్రెస్ శ్రేణులు ఆందో ళన వ్యక్తం చేశాయి. బీజేపీ నేతలు క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు. కాగా, రాహుల్ గాంధీ భారతీయుడు కాదని, ఆయన తన జీవితకాలంలో అధిక సమయం విదేశాల్లోనే గడుపుతారని కేంద్ర మంత్రి రవనీత్ సింగ్ బిట్టూ అన్నారు. విదేశీ పర్యటనల్లో భారత్ గురించి తప్పుగా మాట్లాడతారని, ఆయనకు దేశం పట్ల ప్రేమ లేదని దుయ్యబట్టారు.

## అనిల్ అంబానీ కంపెనీ షేర్లకు రెక్కలు..

**రూ. లక్ష షేరుకు ఏకంగా రూ. 27 లక్షలు!**

**రిలయన్స్ పవర్‌కు సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ నుంచి 500 మెగావాట్ల బ్యాటరీ స్టోరేజీ ప్రాజెక్టు**

**నాలుగున్నరేళ్ల క్రితం షేర్ ధర రూ. రూ.1.13 మాత్రమే**

**అప్పర్ సర్క్యూట్‌ను తాకిన షేర్ ధర**

రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ సోదరుడు అనిల్ అంబానీ జాక్‌పాట్ కొట్టారు. ఆయన కంపెనీ రిలయన్స్ పవర్ కు అతిపెద్ద ఆర్డర్ వచ్చింది. సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నుంచి ఈ–రివర్స్ ఆక్షన్ ద్వారా 500 మెగావాట్ల బ్యాటరీ స్టోరేజీ ప్రాజెక్టు లభించినట్టు రిలయన్స్ పవర్ ప్రకటించింది. ఆ ప్రకటన ఇలా వచ్చిందో లేదో.. రిలయన్స్ పవర్ షేర్లు పైకి ఎగబాకాయి. సోమవారం రిలయన్స్ పవర్ షేర్లు అప్పర్ సర్క్యూట్‌ను తాకాయి. ఆ రోజు రిలయన్స్ పవర్ షేర్ రూ. 30.30 వద్ద ప్రారంభమైంది. ఆర్డర్ అందుకున్న తర్వాత 31.32 రూపాయలకు చేరుకుంది. మంగళవారం కూడా ఇదే జోరు కొనసాగింది. మార్కెట్ ప్రారంభమైన వెంటనే 31.51 రూపాయలకు చేరుకుంది. ఈ దెబ్బతో ఇన్వెస్టర్లు ఒక్కసారిగా లక్షాధికారులుగా మారిపోయారు. అప్పుల ఊబిలో కూరుకుపోయిన కంపెనీ షేర్లు గత నాలుగున్నర సంవత్సరాలలో 2671 శాతం రాబడినిచ్చాయి. 27 మార్చి 2020న రిలయన్స్ పవర్ షేర్లు రూ. 1.13కి చేరాయి. నాలుగున్నరేళ్ల తర్వాత ఇప్పుడు ఒక్కో షేరు రూ. 31.32కి చేరింది.

# పదిహేను రోజుల్లో నేల మట్టం చేయాలి

-మొదటిపేజీ తరువాయి

రోజుల్లో నేల మట్టం చేయాలని స్పష్టం చేసింది. నల్గొండలో ఉన్న బీఆర్ఎస్ ఆఫీస్‌ను రెగ్యులరైజ్ చేసేలా అధికారులను ఆదేశించాలన్న పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. అనుమతి తీసుకోకుండా ఆఫీస్ కట్టి... ఇప్పుడు రెగ్యులరైజ్ చేయాలని అడగడం ఏంటని ప్రశ్నించింది. అనుమతులు లేకుండా అక్రమంగా కట్టిన ఆఫీస్‌ను 15 రోజుల్లో కూల్చేయాలని స్పష్టం చేసింది. దీంతోపాటు దానికి అయ్యే ఖర్చును నష్టపరిహారం రూపంలో లక్షరూపాయలను బీఆర్ఎస్ పార్టీ చెల్లించాలని తేల్చి చెప్పింది. . అధికారంలో ఉన్నప్పుడు ఎలాంటి అనుమతులు తీసుకోకుండా నిర్మాణం పూర్తి చేసింది. దీనిపై మున్సిపల్ అధికారులు నోటీసు జారీ చేశారు. 99 ఏళ్ల పాటు ఆ భూమిని లీజుకు తీసుకుంది. ఏడాదికి గజానికి వంద రూపాయల ఒప్పందం కుదుర్చుకుందిఇటీవల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.. బీఆర్ఎస్ ఆఫీసుపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఎలాంటి



అనుమతులు తీసుకోకుండా పార్టీ ఆఫీసును కట్టారని, దానిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వెంటనే అధికారులు నోటీసులు జారీ చేసింది. దాన్ని సవాల్ చేస్తూ క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించాలని హైకోర్టును ఆశ్రయించింది బీఆర్ఎస్ పార్టీ. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం, లక్ష రూపాయలు నష్ట పరిహారం చెల్లించి 15 రోజుల్లోగా పార్టీ కార్యాలయాన్ని కూల్చివేయాలని ఆదేశాలు ఇచ్చింది. ఆఫీసు కట్టి ఐదేళ్లుగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ఇప్పుడు రెగ్యులరైజ్ చేయడానికి అనుమతులు ఏంటని ప్రశ్నించింది. ఇరువర్గాల మధ్య వాదోపవాదనలు చోటు చేసుకున్నాయి. ఈ విషయాన్ని ఎందుకు వివాదం చేస్తున్నారో తెలీదన్నారు. ప్రభుత్వం వేసిన కౌంటర్‌లో మున్సిపల్ శాఖ అధికారుల నుంచి ఎలాంటి పర్మీషన్ తీసుకోలేదని ప్రస్తావించారు. అక్రమంగా ప్రభుత్వ స్థలాన్ని కాకుండా, పక్కనున్న కొంతమంది వ్యక్తుల భూములను సైతం తీసుకున్నారని పేర్కొంది. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, చివరకు న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. బహిరంగ మార్కెట్‌లో ఆ భూమి విలువ అక్షరాలు 100 కోట్లు రూపాయలుగా ఉంటుందని ఓ అంచనా.

# ప్రతి ఒక్కరికి ఉపాధి అవకాశం

-మొదటిపేజీ తరువాయి

గొప్ప ఆలోచన చేయడం అభినందనీయం. గత ప్రభుత్వ విధానాలను కొనసాగిస్తూనే... కొత్త పాలసీని ముందుకు తీసుకెళ్తాం. రాష్ట్ర ప్రయోజనానికి విఘాతం కలిగించే అంశాలను తొలగించేందుకు మా ప్రభుత్వం వెనక్కు తగ్గదు. రాష్ట్రంలో 65 ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చాం. టాటా ఇనిస్టిట్యూట్‌తో కలిసి సంయుక్తంగా రూ.2400 కోట్లతో ఆధునీకరిస్తున్నాం. పూర్తి అధ్యయనం తరువాత యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం. ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యం అందించేలా యువతకు శిక్షణ ఇందులో శిక్షణ ఇవ్వనున్నాం. యూనివర్సిటీ నిర్వహణకు పారిశ్రామికవేత్తల నుంచి రూ.300 కోట్ల నుంచి రూ.500 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయబోతున్నాం. రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేసి వ్యవసాయం పండగ అని నిరూపించాం. ఫ్యూచర్ సిటీలో లైఫ్ సైన్సెస్, గ్రీన్ ఫార్మా ఏర్పాటు చేయబోతున్నాం. ఓూఓఇలు బలపడితేనే రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి. ఓూఓఇలకు మా ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుంది.' అని పేర్కొన్నారు.దేశ ఆర్థిక పరిస్థితి దెబ్బతిన్నప్పుడు పీవీ నరసింహారావు చేసిన కృషిని మనం జ్ఞాపకం చేసుకోవాలని.. ప్రపంచంతో పోటీ పడేలా ఆయన ఆర్థిక విధానాలు తీసుకొచ్చారని సీఎం రేవంత్ తెలిపారు. పీవీ ప్రధాని అయ్యాక సరళీకృత విధానాలు వచ్చాయని అన్నారు. 'విధానాల రూపకల్పనలు లేకుండా రాష్ట్రం అభివృద్ధి చెందదు. యువతలో పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాల పెంపు కోసం కృషి చేస్తున్నాం. యువతకు వ్యవసాయం, పరిశ్రమల్లో



పెట్టుబడి పెట్టేందుకు తగిన చేయూతనిస్తాం. వ్యవసాయ రంగంలో యువత ఎదిగేలా ప్రోత్సహిస్తున్నాం. వ్యవసాయం అనేది దండగ కాదు.. పండగ అనేది మా ప్రభుత్వ నినాదం. రూ.18 వేల కోట్ల నిధులు విడుదల చేసి రైతుల రుణాలు తీర్చాం. తెలంగాణ రాష్ట్రం వడ్డించిన విస్తరాకును తలపిస్తోంది. పరిశ్రమలకు అవసరమైన భూమి, నీరు, ఆర్థిక సాయం అందిస్తాం. మూసీ నది వీక్షణకు పర్యాటకుల సంఖ్య పెరిగేలా అభివృద్ధి చేస్తాం. ప్రభుత్వ పాఠశాలలను ఎంతో మెరుగుపరుస్తున్నాం.' అని సీఎం వివరించారు.అనంతరం సీఎం రేవంత్ మాట్లాడుతూ.. 1994-2004 మధ్య చంద్రబాబు ఐటీ విప్లవాన్ని తీసుకొచ్చారని, ఆ తర్వాత అధికారం చేపట్టిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి దానిని కొనసాగించారన్నారు. మంచిపనులు ఎవరు ప్రారంభించినా.. వాటిని కొనసాగిస్తామని పేర్కొన్నారు. 1960లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐడీపీఎల్ వల్ల రాష్ట్రంలో ఫార్మా రంగం వృద్ధి చెందిందని సీఎం పేర్కొన్నారు. మాధాపూర్ లాంటి చిన్న గ్రామం కూడా ఈ రోజున ప్రపంచానికి డెస్టినేషన్ గా మారిందని తెలిపారు. పీవీ నరసింహారావు ఓపెన్ ఎకానమీకి శ్రీకారం చుట్టారని తెలిపారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల పటిష్టతకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఇప్పుడు పారిశ్రామిక వేత్తలకు తెలంగాణ వడ్డించిన విస్తరిలా ఉందన్నారు. ఫ్యూచర్ సిటీ కోసం వేగంగా అడుగులు వేస్తున్నామని, పరిశ్రమలకు అవసరమైన నీరు, విద్యుత్ నిరంతరాయంగా అందిస్తున్నామని తెలిపారు. మూసీని కూడా ప్రపంచ పర్యాటకులు వచ్చి చూసేలా అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పుడిప్పుడే అమెరికా, సౌత్ కొరియా వంటి దేశాల నుంచి సంస్థలు పెట్టుబడి పెట్టేందుకు వస్తున్నాయని వివరించారు.ప్రస్తుతం రాష్ట్రంలో ఐటీఐలను మరింత టెక్నాలజీతో అభివృద్ధి చేసేందుకు ప్రయత్నిస్తున్నామని, అందుకోసం రూ.2,400 కోట్లతో టాటా సంస్థతో కలిసి అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అన్నిరంగాలు అభివృద్ధి చెందుతున్నా.. వ్యవసాయరంగం మాత్రం ఇంకా వెనుకబడే ఉందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. రైతులకు రుణమాఫీ చేసినా వారి కష్టాలు తీరడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల కుటుంబంలో ఉన్నవారంతా వ్యవసాయాన్నే నమ్ముకోవద్దని, ఇతర రంగాల్లోకి కూడా రావాలని సీఎం సూచించారు. వ్యవసాయం దండగ కాదు.. పండుగ అనేదే తమ విధానమన్నారు. ఈ ప్రభుత్వం గడీల మధ్య లేదని, అందరి సమస్యలను పరిష్కరించేందుకు సర్కారు కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు

# రేషన్ కార్డులకు లైన్ క్లియర్

**వరంగల్ :** తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల కోసం చాలా కాలంగా ఎదురు చూస్తున్నారు. కుటుంబాల నుంచి వేరు పడిన వారు, పెళ్లిళ్లు చేసుకున్నవారు కొత్త రేషన్ కార్డుల కోసం ఆశగా చూస్తున్నారు. ఈ నేపథ్యంలో రేషన్ కార్డు ఆశావాహులకు తెలంగాణ సర్కార్ తీపి కబురు చెప్పింది. అక్టోబర్ నుంచి కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు స్వీకరించాలని తాజాగా కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయించింది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన సోమవారం భేటీ అయిన కేబినెట్ సబ్ కమిటీ రేషన్ కార్డుల జారీపై కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే నెల నుంచి కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయం తీసుకుంది. కొత్తగా 15 లక్షల రేషన్ కార్డులు జారీ చేసే యోచనలో ప్రభుత్వం ఉందని తెలుస్తోంది.అయితే కొత్త రేషన్ కార్డుల అర్హతపై సస్పెన్స్ కొనసాగుతోంది. కార్డుల జారీకి లబ్ధిదారుల ఆదాయ పరిమితి, అర్హతలపై నిబంధనలను పున:సమీక్షిస్తామని చెప్పడంతో ప్రజల్లో సందేహాలు నెలకొన్నాయి. బియ్యం అవసరం లేని వారికి స్మార్ట్ హెల్త్ కార్డులు ఇస్తామని చెప్పడంపైనా అనుమానాలున్నాయి. కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులకు వార్షికాదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50లక్షల్లోపు, పట్టణాల్లో రూ.2లక్షల్లోపు ఉండాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది.అలాగే 3.5 ఎకరాలలోపు తడి, 7.5 ఎకరాలలోపు మెట్ట భూమి ఉన్నవారికి మాత్రమే ఇవ్వనున్నట్లు తెలిసింది. అయితే ఏపీ, తమిళనాడు, కర్ణాటక, గుజరాత్‌లో ఆదాయ పరిమితులు పరిశీలించామని మంత్రి ఉత్తమ్ వెల్లడించారు. రాష్ట్రంలోనూ పరిమితి పెంచాలా? తగ్గించాలా? ప్రస్తుత నిబంధనలే కొనసాగించాలా? అనేదానిపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఈ నెల 21న ఈ అంశంపై తుది నిర్ణయం రానుంది.ప్రస్తుతం తెలంగాణలో 89.96 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. ఈసారి కొత్త రేషన్ కార్డులు, హెల్త్ కార్డులు విడివిడిగా అందిస్తామని మంత్రుల సబ్ కమిటీ వెల్లడించింది. అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు, హెల్త్‌కార్డులు అందిస్తామన్నారు. కొత్త రేషన్‌కార్డుల జారీపై తుది ప్రక్రియ నెలాఖరులోగా పూర్తి చేయనున్నట్లు తెలిసింది. సెప్టెంబర్ 21వ తేదీన మరోసారి కేబినెట్ సబ్ కమిటీ సమావేశం కానుండగా.. ఈ నెలాఖరులోగా ప్రభుత్వానికి నివేదిక అందించనున్నారు. అక్టోబర్‌లో అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు అందిచనున్నారు.

## అంకెలు ఎప్పుడూ అబద్ధం చెప్పవు..



-మొదటిపేజీ తరువాయి

తెలంగాణ రాష్ట్రం అత్యంత అద్భుతంగా అభివృద్ధి చెందిందని ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి చెప్పిందని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ అభివృద్ధి చెందింది అనడానికి ఇంతకన్న సాక్ష్యం ఏం కావాలని అడిగారు. కేవలం తొమ్మిదిన్నరేండ్లలో జాతీయ సగటు కంటే 94 శాతం అధిక తలసరి ఆదాయాన్ని తెలంగాణ రాష్ట్రం నమోదు చేసిందన్నారు. అన్ని రంగాల్లో తెలంగాణను అగ్రగామిగా నిలపారు అనడానికి ఇది నిరూపిస్తుందన్నారు. అంకెలు ఎప్పుడూ అబద్దాలు చెప్పవు.. కేసీఆర్ సాధించిన విజయాలు ఎప్పటికీ చెరిపేయలేరు అంటూ కాంగ్రెస్ ప్రభుత్వానికి కేటీఆర్ సూచించారు. ఈ లెక్కలు తానేదో చెప్పడం లేదని కేంద్ర ప్రభుత్వమే స్వయానా వెల్లడించిందని కేటీఆర్ పేర్కొన్నారు.

**దళితులపై ఇంత కర్కశత్వమా..?**

**ఆ బిడ్డలే కాంగ్రెస్ సర్కార్‌కు ఘోరి కడుతరు..!**

దళితులపై చిర్రుబుర్రులాడిన ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కొల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని జటప్రోల్ గ్రామంలోని సమీకృత గురుకుల పాఠశాల భవనం కోసం దళితుల భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం ఎంచుకుంది. ఈ నేపథ్యంలో అన్యాయంగా మా భూమిని తీసుకోవద్దని న్యాయం చేయండని వచ్చిన దళితులపై ఇంత కర్కశత్వం ప్రదర్శిస్తారా..? అని కేటీఆర్ మండిపడ్డారు. బాధిత దళిత బిడ్డలు మీ భూములు ఇవ్వాలని అడగలేదు.. వారికి గతంలో ఇచ్చిన భూములను తీసుకోకుండా న్యాయం చేయండని మాత్రమే అడిగారు. అంత మాత్రాన నోరు మూయ్ అంటూ సెక్యూరిటీని పెట్టి పంపిస్తారా? ఇందిరమ్మ రాజ్యంలో దళితులకు న్యాయం చేయరా? అణిచివేత ఎక్కువైతే తిరుగుబాటు మొదలవుతుందన్న సహజ సూత్రాన్ని మర్చిపోకండి ఆ దళిత బిడ్డలే మీ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఘోరి కడుతరు అని జూపల్లి కృష్ణారావును కేటీఆర్ హెచ్చరించారు. మంగళవారం సదరు స్థలాన్ని పరిశీలిచేందుకు మంత్రి జూపల్లి రాగా, సర్వే నంబర్ 508లో ఎనిమిది ఎకరాల భూమిని నాటి జటప్రోల్ సంస్థానాధీశులు రాజా జగన్నాథరావు తమకు ఇచ్చారని దళితులు కిష్టన్న, పెంటయ్య, బాలయ్య, బాలపీరు, సంగమయ్య, శేషమ్మ, శాలయ్య, బాలయ్య తెలిపారు. దీంతో మంత్రి నోరు మూయండని బాధితులను బెదిరించారు. సెక్యూరిటీ వారిని అడ్డుకున్నారు. న్యాయం కోసం వస్తే పట్టించుకోలేదని దళితులు ఆవేదన వ్యక్తం చేశారు.

## ప్రతి వారం పార్టీ కార్యాలయానికి మంత్రులు రావాల్సిందే

-మొదటిపేజీ తరువాయి

సందర్భంగా మంత్రులు ప్రతి వారంలో రెండుసార్లు గాంధీ భవన్ రావాలని ఆయన సూచించారు. ప్రతి బుధ, శుక్రవారాలలో ఒక్క మంత్రి.. గాంధీ భవన్‌కు రావాలని మహేష్ సూచించారు. వచ్చే శుక్రవారం నుంచి గాంధీ భవన్‌కు మంత్రుల రాక ప్రారంభంకానున్నట్లు టీపీసీసీ



చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు. తెలంగాణ పీసీసీ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టిన మహేష్ ముందు పెద్ద సవాలే ఉంది. త్వరలో రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. తాము ప్రజా పాలనను అందిస్తున్నామని.. ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని కాంగ్రెస్ చెబుతోంది. మరోవైపు కాంగ్రెస్ పాలనపై ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నేతలు దుమ్మెత్తిపోస్తున్న పరిస్థితి. ఈ నేపథ్యంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవడం మహేష్ ముందున్న అతిపెద్ద సవాల్‌గా చెప్పుకోవచ్చు.

సీనియర్ నేత మహేష్ కుమార్‌కు టీపీసీసీ చీఫ్ పదవి వరించింది. మహేష్‌కు నాలుగు దశాబ్ధాలుగా పైగా కాంగ్రెస్ పార్టీతో అనుబంధం ఉంది. ఎలాంటి పదవులు ఆశించని వ్యక్తి ఆయన. అందరినీ కలుపుకుంటూ పోతూ అధిష్టానం తనకు అప్పగించిన పనులను చేసుకుంటూ వెళ్తుంటారు. టీపీసీసీ చీఫ్‌గా మహేష్ కుమార్‌ను కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించడంతో ఆయన ఆనందం వ్యక్తం చేశారు. తెలంగాణలో బీసీ ఓటర్లు ఎక్కువగా ఉండటం.. ఈ మధ్య కాలంలో బీసీ నినాదం ఎక్కువ వినిపిస్తుండటంతో.. బీసీ సామాజిక వర్గానికి చెందిన మహేశ్ కుమార్ గౌడ్‌కు పీసీసీ పదవి దక్కింది.

# కృష్ణా, కృష్ణయ్యలను నమ్ముకున్న బీజేపీ...

**హైదరాబాద్ :** నాలుగున్నరేళ్ల తర్వాత తెలంగాణలో అధికారంలోకి రావడమే టార్గెట్‌గా బీజేపీ పెద్దలు పావులు కదుపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. రాష్ట్రంలో బలమైన ప్రతిపక్షంగా ఎదిగి? 2028 ఎన్నికల్లో విజయం సాధించడమే టార్గెట్‌గా పావులు దుపుతున్నారు కలమం పార్టీ అగ్రనేతలు. పక్కాప్లాన్ ప్రకారం పకడ్బందీ వ్యూహరచన చేస్తున్నారు. సామాజిక సమీకరణలతో పార్టీని బలోపేతం చేయాలని భావిస్తున్న కమలనాథులు? తెరచాటుగా మంత్రాంగం నడుపుతూ ప్రత్యర్థులను దెబ్బతీయాలని వ్యూహం రచిస్తున్నట్లు చెబుతున్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో 8 చోట్ల గెలిచిన బీజేపీ.. పార్లమెంట్ ఎన్నికల్లో 8 స్థానాలను గెలుచుకుని 56 చోట్ల ప్రభావం చూపింది. ఇక వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి రెండు రెట్ల బలం పుంజుకుని అసెంబ్లీపై బీజేపీ జెండా ఎగరేయాలని భావిస్తోంది. ఇందుకోసం బీసీలు, ఎస్సీలకు దగ్గరవ్వాలని పావులు కదుపుతున్నట్లు చెబుతున్నారు. గత ఎన్నికల్లో బీసీ సీఎం నినాదంతో ఆయా వర్గాలకు దగ్గరయ్యేందుకు ప్రయత్నించిన బీజేపీ? లోక్‌సభ ఎన్నికల నాటికి ఎస్సీ వర్గీకరణపై స్పష్టమైన విధానం తీసుకుని ఎంఆర్‌పీఎస్ మద్దతు పొందింది. దీంతో మెజార్టీ నియోజకవర్గాల్లో బీజేపీకి మేలు జరిగిందని విశ్లేషణలు ఉన్నాయి.ఈ పరిస్థితుల్లో ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణను బీజేపీలో చేర్చుకోవాలనేది ఆ పార్టీ వ్యూహంగా కనిపిస్తోంది. ఇప్పటికే బీజేపీ పట్ల సానుకూలంగా ఉన్న మంద కృష్ణమాదిగ బీజేపీలోకి వస్తారా? లేదా? అనేది ఆసక్తికరంగా మారింది. తాను రాజకీయ పార్టీలకు దూరమని మంద కృష్ణమాదిగ చెబుతున్నా, ఆయనను ఎలాగైనా ఒప్పించాలనేది కమలనాథుల ఆలోచనగా కనిపిస్తోందంటున్నారు. ఇక ఇదే సమయంలో బీసీ నేత ఆర్.కృష్ణయ్యపైనా బీజేపీ ఫోకస్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది.ప్రస్తుతం ఏపీ నుంచి వైసీపీ రాజ్యసభ సభ్యుడిగా వ్యవహరిస్తున్న ఆర్.కృష్ణయ్య? ఆ పార్టీని వీడతారని ప్రచారం జరుగుతోంది. వైసీపీకి 11 మంది ఎంపీలు ఉండగా, ఇప్పటికే ఇద్దరు రాజీనామా చేశారు. ఇక మిగిలిన వారిలో ఎక్కువ మంది బీజేపీలో చేరనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ సమయంలో ఆర్.కృష్ణయ్యను తెలంగాణ బీజేపీ అక్కున చేర్చుకునేలా పావులు కదుపుతున్నట్లు చెబుతున్నారు. బీసీ సంఘాల నేతగా కృష్ణయ్యకు తెలంగాణలో గుర్తింపు ఉంది. గతంలో ఎల్‌బీ నగర్ శాసనసభ్యుడిగానూ ఆయన పనిచేశారు. ఇప్పటికే బీసీ ముఖ్యమంత్రి నినాదం తీసుకున్న బీజేపీ.. బీసీ వర్గాల నేతను ఆకర్షించడం ద్వారా? వచ్చే ఎన్నికల నాటికి బీసీ ఓటర్లను పోలరైజ్ చేసేలా అడుగులు వేస్తోందని చెబుతున్నారు.వైసీపీ ఎంపీలతోపాటు కృష్ణయ్య బీజేపీలో చేరతారా? లేక సెపరేట్‌గా తెలంగాణ బీజేపీతో కలిసి అడుగులేస్తారా? అన్నది చూడాల్సి వుందంటున్నారు. వైసీపీ ఎంపీల పార్టీ ఫిరాయింపులపై ఒకరిద్దరు ఖండించినా, ఆర్.కృష్ణయ్య మాత్రం ఇప్పటివరకు తన స్పందన తెలియజేయలేదు. ఈ పరిస్థితుల్లో ఆర్.కృష్ణయ్య రాజకీయ అడుగులపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. మొత్తానికి ఎంఆర్‌పీఎస్ నేత కృష్ణ మాదిగ, బీసీ నేత ఆర్.కృష్ణయ్య ద్వారా మిషన్ 2028 కంప్లీట్ చేయాలనే బీజేపీ వ్యూహమే పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్



టాపిక్ అవుతోంది. తెలంగాణలో బీసీ జనాభా ఎక్కువ.. అదే సమయంలో ఎస్సీల్లో మాదిగల ఓట్లు అధికం.. దీంతో ఈ రెండు వర్గాలు తమతో కలిసి నడిస్తే అధికారం కైవసం చేసుకోవడం పెద్ద కష్టమేమీ కానదేది కమలనాథుల వ్యూహం. అనుకున్న విధంగా అంతా పక్కాగా జరుగుతుందా? లేదా? అనేదే ఇప్పుడు ప్రధాన చర్చనీయాంశం? ఇప్పటికే తన రాజకీయ ప్రవేశంపై మంద కృష్ణమాదిగ స్పష్టమైన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇక ఆర్.కృష్ణయ్య స్పందన ఎలా ఉండబోతోందనేది ఆసక్తికరంగా మారింది.

# సంపాదకీయం

## పంచాయితీరాజ్ లక్ష్యాలు

భారత దేశంలోని అతి ప్రాచీన వ్యవస్థ పంచాయతీరాజ్ వ్యవస్థ. గ్రామస్థాయిలో అమల్లో ఉండే అతి ప్రాచీన పాలనా వ్యవస్థే పంచాయతీ. ఇదే స్థానిక స్వపరిపాలనా సంస్థలవ్యవస్థ. ప్రాచీన కాలంలో పనిచేస్తున్న గ్రామ పాలనా వ్యవస్థ నాటి సాంఘిక పరిస్థితుల కనుగుణంగా గ్రామ వృత్తి పనివారల ప్రతినిధులతో పనిచేయగా, బ్రిటిష్ పాలన కాలంలో గవర్నర్ జనరల్ రిప్పన్ ప్రోత్సాహంతో స్థానిక స్వ పరిపాలనా సంస్థలు రూపుదిద్దుకున్నాయి. 1919, 1935 భారత ప్రభుత్వ చట్టాలు కొంత వీటికి బలం చేకూర్చాయి. భారత దేశంలో మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థను ప్రారంభించిన తొలి రాష్ట్రం రాజస్థాన్ కాగా, 1959 నవంబరు 1న, ఆంధ్ర ప్రదేశ్ లో దేశంలోనే రెండవదిగా, మహబూబ్ నగర్ జిల్లా, షాద్‌నగర్లో ప్రారంభమైంది. గ్రామ స్థాయిలో గ్రామ పంచాయతీ, బ్లాకు స్థాయిలో పంచాయతి సమితి, జిల్లా స్థాయి లో జిల్లా పరిషత్ ఏర్పడింది. 1986లో బ్లాకు స్థాయి వ్యవస్థని మండల పరిషత్‌గా మార్చారు. కేంద్ర ప్రభుత్వ చొరవతో ప్రయోగా త్మక ప్రాతిపదికగా, సమాజ వికాసా భివృద్ధి కార్యక్రమం (కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్) 1952లో ప్రారంభమైంది. ఈ కార్యక్రమం ద్వారా దేశంలో బాగా వెనుకబడిన గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, రవాణా సౌకర్యాలు, కుటీర పరిశ్రమలు అనే ఐదు రంగాలకు ప్రాధాన్యం ఇచ్చారు. 1953లో ఈ పథకాన్నే జాతీయ విస్తరణ సేవా పథకం (నేషనల్ ఎక్స్‌టెన్షన్ సర్వీస్ స్కీమ్)గా దేశ మంతటా అమలు చేశారు. ఈ కార్యక్రమాల ప్రభావాన్ని అంచనా వేయడానికి బల్వంతరాయ్ మెహతా అధ్యక్షతన నిపుణుల కమిటీ ని 1956లో నియమించారు. ఈ కమిటీ తన నివేదికను 1957లో సమర్పించింది. ఈ కమిటీ సిఫారసులే పంచాయతీరాజ్ వ్యవస్థ (ప్రజాస్వామ్య వికేంద్రీకరణ) ఏర్పాటుకు మూలాధారం అయినాయి. బల్వంతరాయ్ మెహతా (1900 ఫిబ్రవరి 19 – 1965 సెప్టెంబరు 19) స్వాతంత్ర్య సమర యోధుడు, సామాజిక కార్యకర్త, పంచాయితీ రాజ్ నూతన వ్యవస్థ మార్గదర్శకుడు. ఆయన బర్డోలి సత్యాగ్రహ భాగస్వామి. గుజరాత్ రాష్ట్రానికి రెండవ ముఖ్యమంత్రిగా పనిచేశాడు. స్వయం పాలన కోసం ప్రజల పోరాటం ఆయన జీవితా శయం. ప్రజాస్వామ్య వికేంద్రీకరణ సంబంధంగా.. “బల్వంతరాయ్ మెహతా కమిటీ” సిఫార్సులు దేశంలో అమలు పరచబడి, ప్రాచుర్యం పొందిన పంచాయితీ రాజ్ అనే విప్లవాత్మక కార్యక్రమంతో మెహతా గుర్తింపు పొందాడు. స్వాతంత్ర్యం తరువాత మెహతా భారతదేశ లోక్‌సభకు పార్లమెంటు సభ్యునిగా రెండుసార్లు ఎన్నికయ్యా డు. పార్లమెంట్ అంచనా కమిటీ అధ్యక్షుడుగా ఉన్నాడు. ప్రణాళిక ప్రాజెక్ట్స్ కమిటీ అధ్యక్షుడుగా రాష్ట్రాలలో మూడు అంచెల వ్యవస్థ స్థాపన కోసం మెరుగైన విధానానికి అద్భుతమైన నివేదికను సిద్ధం చేశాడు. తద్వారా భారత దేశపు పంచాయితీ రాజ్ ఫాదర్‌గా ప్రశంసించ బడ్డాడు. 1952, అక్టోబరు 2న ప్రవేశ పెట్టిన సమాజ అభివృద్ధి కారక్రమం ప్రాతి పదికగా, జాతీయాభివృద్ధి మండలి 1957, జనవరి, 16న బల్వంత్ రాయ్ గోపాల్ మెహతా అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ 1953, అక్టోబరు 2న ప్రవేశ పెట్టిన జాతీయ విస్తరణ సేవా కార్యక్రమం పథకాలు ఎంతవరకు విజయవంతం అయినాయో సమీ క్షించి, గ్రామ పరిపాలనలో ప్రజలకు భాగస్వామ్యం కల్పించడానికి అవసరమయ్యే సంస్థాగత ఏర్పాటును సిఫార్సు చేసింది. బల్వంతరాయ్ మెహతా కమిటీ ప్రజాస్వామ్య వికేంద్రీకరణ ప్రజల భాగస్వామ్యం అనే అంశాలతో 3 – అంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ ను సిఫారసు చేస్తూ, తన నివేదిక ను 1957, నవంబరు 24న జాతీ యాభివృద్ధి మండలికి సమర్పించిం ది. కమిటీ నివేదికను జాతీయా భివృద్ధి మండలి 1958, జనవరిలో ఆమోదించింది. ఈ నివేదికలోని అంశాల అమలు వివిధ రాష్ట్రాలు పంచాయతీరాజ్ సంస్థఏర్పాటుకు ప్రయత్నించాయి. భారత దేశంలో 1959 అక్టోబరు 2న రాజస్థాన్‌లోని నాగూర్ జిల్లాలో పంచాయతీరాజ్ వ్యవస్థను లాంచ నంగా ప్రారంభించారు. రాజస్థాన్ రాష్ట్రంలో, నాగోర్ జిల్లాలోని, సికార్ అనే ప్రాంతంలో ఈ విధానా న్ని ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ప్రారంభిస్తూ చేసిన వ్యాఖ్యానం…”నేడు ప్రారంభమ వుతున్న స్థానిక స్వపరిపాలనా సంస్థలు భారత ప్రజాస్వామ్యానికి ప్రాతిపదికగా పనిచేస్తూ జాతి నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తూ, భవిష్యత్ నాయకత్వానికి పాఠశాలలుగా తోడ్పడతాయి”. మూడు అంచెల విధానాన్ని ప్రారంభించిన రెండో రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. 1959, నవంబరు 1న ఆంధ్రప్రదేశ్లోని రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ వద్ద నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నెహ్రూ ప్రారంభించారు. బల్వంతరాయ్ మెహతా కమిటీ చేసిన ముఖ్యమైన సిఫార్సులు… దేశంలో 3 అంచెల పంచాయతీ రాజ్ విధానం ఏర్పాటు చేయాలి. 1) జిల్లా స్థాయిలో – జిల్లా పరిషత్, 2) బ్లాకు స్థాయిలో – పంచాయతీ సమితి, 3) గ్రామ స్థాయిలో గ్రామ పంచాయతీప్రజల భాగస్వామ్యం కల్పించడానికి పంచాయతీరాజ్ వ్యవస్థను నెలకొల్పాలి. గ్రామ పంచాయతీ వ్యవస్థకు ప్రత్యక్ష ఎన్నిక లను నిర్వహించాలి. ఈ ఎన్నికలు పార్టీ ప్రాతిపదికన కాకుండా, స్వతంత్ర ప్రాతిపదికపై జరపాలి. స్థానిక సంస్థలకు ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి నియమ బద్ధంగా ఎన్నికలు జరపాలి. స్థానిక సంస్థలకు తగిన అధికారాలను, ఆర్థిక వనరులను సమకూర్చాలి. భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి పథకాలన్నీ స్థానికసంస్థల ద్వారానే నిర్వహించాలి. స్థానిక స్వపరిపాలనలో జిల్లా కలెక్టరు కీలకపాత్ర పోషించాలి. కింది స్థాయి లో మినహాయించి, మాధ్యమిక, ఉన్నత స్థాయుల్లో పరోక్ష ఎన్నికలు నిర్వహించాలి. అధికారాల, పరి పాలనా, వనరుల, ప్రణాళికా, ప్రజాస్వామ్య వికేంద్రీకరణలు జరగాలి. పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం గ్రాంట్లు మంజూరు చేయాలని బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ సూచించింది. స్థానిక సమస్యలను స్థానికంగా పరిష్కరించడం, ప్రజలను రాజకీయంగా చైతన్యం చేయడం పంచాయతీ రాజ్ వ్యవస్థ యొక్క ప్రధాన లక్ష్యం. ఆ లక్ష్య సాధన కోసం స్వాతంత్ర్యానంతరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తనవంతు కృషి చేస్తూనే ఉన్నాయి.

# కార్యదక్షతకు నిలువెత్తు నిదర్శనం

ఆయన నిజాం వ్యతిరేక పోరాటయోధులలో ప్రముఖుడు. స్వార్థం అనే పదాన్ని దగ్గరకు రానీయకుండా, రాజకీయ పదవులకు ఏనాడూ పాకులాడకుండా, కేవలం ప్రజలకు, విలువల కొరకు ఎంతటి వారినైనా, ఎదిరించి ధైర్యంగా నిర్మొహమాటంగా నిలబడటం ఆయనకే చెల్లింది. సంస్థానాలలో స్వాతంత్ర్య యోధులను కేంద్ర ప్రభుత్వం గుర్తించక పోవడాన్ని అవమానంగా భావించి, పోరాడి సంస్థానాలలోని స్వాతంత్ర్య యోధులకు కూడా పెన్షన్ సౌకర్యం లభింప చేసిన ఘనత ఆయనదే. హైదరాబాదు స్వాతంత్ర్య సమర చరిత్రను ప్రామాణిక పద్ధతుల్లో గ్రంథస్థం చేయించిన కృషీవలుడు ఆయన. వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు చెల్లవని కోర్టు తీర్పు ఇవ్వగా దాంతో బలహీన వర్గాల నాయకు లందరిని ఒక తాటిపైకి తెచ్చి, ఒక కార్యవర్గాన్ని ఏర్పరిచి దానికి కన్వీనరు అయి సుప్రీం కోర్టుకు వెళ్లి హైకోర్టు తీర్పును రద్దు చేయించిన గొప్పతనం ఆయనదే. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు అకాడమి లాగ హిందీ అకాడమి ఉండాలని ఉద్యమించి ప్రభుత్వాన్ని ఒప్పించి స్థాపించి దానికి తానే ఉపాధ్యక్షుల య్యారు. ఆయనే పోరాట పటిమకు, కార్యదీక్ష తకు నిలువుటద్దంగా నిలిచిన యోధుడు కాటం లక్ష్మీ నారాయణ. కాటం లక్ష్మీనారాయణ (సెప్టెంబరు 19, 1924 – ఫిబ్రవరి 25, 2010) రంగారెడ్డి జిల్లా శంషాబాదులో, లక్ష్మయ్య, సత్తెమ్మ దంపతులకు 1924 వ సంవత్సరంలో సెప్టెంబరు 19 న జన్మించారు. అయన తాత కాటం నారాయణ స్థానిక జమీందారుల అకృత్యాలను ఎదిరించిన ధైర్యవంతులు. తాత పేరుతో పాటు ధైర్యసాహసాలు కూడా పుణికి తెచ్చుకున్నారు. 1942 అక్టోబరు 12 న బూర్గుల రామకృష్ణారావు చాదర్ ఘాట్ విక్టరీ ప్లే గ్రౌండులో సత్యాగ్రహం చేయడానికి సన్నాహాలు చేసిన సందర్భంలో నైజాము పోలీసులు బూర్గుల రామకృష్ణారావును, లక్ష్మీ నారాయణను అరెస్ట్ చేశారు. అప్పటికి నారాయణ వయస్సు పంతొమ్మిది. అప్పటి నుండి లక్ష్మీనారాయణ బూర్గుల రామకృష్ణారావుని గురువుగా బావించారు. పోలీసులు లక్ష్మీనారాయణను ఏడు నెలల పాటు చెంచల్ గూడ జైల్లో వుంచారు. తర్వాత లక్ష్మీ నారాయణ న్యాయవిద్య పూర్తి చేసి బూర్గుల వారి వద్దనే జూనియర్ లాయర్ గా చేరారు. బూర్గులతో పాటు అన్ని కార్య కలాపలాలలో క్రియా శీలక పాత్ర పోషించారు. ఆనాటి సామాజికి సమస్యలలో కూడా పాలు పంచుకున్నారు. నిజాం ప్రభుత్వ ఆజ్ఞలను దిక్కరించి హిందీ పాఠశాలను స్థాపించారు. ఖాదీ వ్యాప్తి, దళిత జనోద్ధరణ వంటి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారు. ఆచార్య రంగా ప్రేరణతో 1945లో లక్ష్మీనారాయణ హైదరాబాదు యువ జన కాంగ్రేసు స్థాపించి తాను ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. లక్ష్మీ నారాయణ ఏదో ఒక ఉద్యమంలో పాల్గొనడం, అరెస్ట్ కావడం, తిరిగి రావడం, మళ్లి జైలుకెళ్లడం నిత్య కృత్యంగా మారింది. నిజాం పాలన అంతమై, నూతన రాష్ట్రం ఏర్పాటు అయ్యాక, ఆర్థిక, సాంకేతిక, వైజ్ఞానిక రంగాలలో రాష్ట్ర పునర్ నిర్మాణానికి 1949 డిసెంబరులో “జనత” పేరుతో ఒక పత్రికను ప్రారంబించారు. గతంలో రజాకార్ల చేతిలో హతుడైన షోయబుల్లా ఖాన్తో కలిసి పత్రికా రంగంలో పనిచేసిన అనుభవం ఇప్పు డితనికి బాగా ఉపక రించింది. అంతే గాక రైతుల సమస్యల పరిష్కారానికి 1952లో రాష్ట్ర కర్షక సంఘాన్ని స్థాపించారు.”తెలుగు భూమి” అనే మరొక పత్రికను 1969లో ప్రారంబించారు. ఆంధ్ర ప్రదేశ్ లో తెలుగు అకాడమి లాగ హిందీ అకాడమి ఉండాలని ఉద్యమించి ప్రభుత్వాన్ని ఒప్పించి స్థాపించి దానికి తానే ఉపాధ్యక్షులయ్యారు. 1968లో హైకోర్టు వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు చెల్లవని తీర్పు ఇవ్వగా దాంతో బలహీన వర్గాల నాయకులందరిని ఒక తాటిపైకి తెచ్చి ఒక కార్యవర్గాన్ని ఏర్పరిచి దానికి కన్వీనరు అయి సుప్రీం కోర్టుకు వెళ్లి హైకోర్టు తీర్పును రద్దు చేయించారు. ఆ సందర్భంలో ఒక మహా సభ ఏర్పాటు చేయించారు. దానికి లక్షలాది మంది రాగా నాటి ప్రధాన మంత్రి ఇందిరాగాంధి కూడా రావడం విశేషం. లక్ష్మీ నారాయణ సాధించిన ఘన విజయాలలో ఇది ఒకటి. స్వాతంత్ర్య ఉద్యమాలలో పాల్గొన్న యోధులకు పెన్షన్ ఒక వరం లాంటిది అని నమ్మేవారు లక్ష్మీ నారాయణ. స్వతంత్ర భారత్ లో ఈ అవకాశాన్ని అందరు వినియోగించుకుంటున్నా…. నిజాం పాలిత ప్రాంతాల యోధులకు ఆ అవకాశం రాలేదు. దీనిపై లక్ష్మీ నారాయణ కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపారు. కేంద్రం అంగీకరించక పోవడంతో లక్ష్మీ నారాయణ “ తెలంగాణ సమర యోధుని సత్యాగ్రహం” అని రాసిన ఒక అట్టను మెడలో వేసుకుని ప్రధాని ఇంటి ముందు నిరాహార దీక్ష చేసారు. ఢిల్లీ పత్రికలు ప్రముఖంగా ఈ అంశాన్ని ప్రచురించాయి. దాంతొ ఇందిరా గాంధి లక్ష్మీ నారాయణను పిలిపించి కారణం అడగగా.. ‘సంస్థానాలలో స్వాతంత్ర్య యోధులను మీరు గుర్తించక పోవడాన్ని మేము అవమానంగా భావిస్తున్నాము. బ్రిటిష్ ఆంధ్ర స్వాతంత్ర్య యోధులు ఒక బ్రిటిష్ వారితోనె పోరాడారు. కాని సంస్థాన లోని యోధులు అటు సంస్థానాధీశుల తోను, ఇటు బ్రిటిష్ వారితోను పోరాడారు. 15 ఆగస్టు మాకు స్వాతంత్ర్య దినం కాదా? హైదరాబాదు విముక్తి జరిగిన సెప్టెంబరు 17 ను స్వాతంత్ర్య దినంగా జరుపుకో మంటారా? ఒక్క హైదరాబాదు సంస్థాన ప్రజలే కాదు పలు సంస్థానాల ప్రజలు భారతీయులు కారా? అవునా? కాదా? ముందు ఇది తేల్చండి? “ అని సూటిగా, ధైర్యంగా ఇందిరా గాంధిని ప్రశ్నించి యోధుడు లక్ష్మీ నారాయణ. దాంతో సంస్థానాల లోని స్వాతంత్ర్య యోధులకు కూడా పెన్షన్ సౌకర్యం లభించింది. ఈ యోధుడు సాధించిన అతి పెద్ద ఘన కార్యం. నేటికీ ప్రామాణిక గ్రంథంగా ఉన్న 844 పేజీల హైదరాబాదు స్వాతంత్ర్య సమర చరిత్రను ప్రామాణిక పద్ధతుల్లో గ్రంథస్థం చేయించారు… దాన్ని అప్పటి భారత రాష్ట్ర పతి జైల్ సింగ్ చేత ఆవిష్కరింప జేసారు. పి.వి.నరసింహ రావు, టి. అంజయ్య, కాసు బ్రంహానంద రెడ్డి, భవనం వెంకట్రామ రెడ్డి, నలుగురు ముఖ్య మంత్రులతో ఒక పెద్ద సభను నిర్వహించారు. అయన నిర్వహించిన సభలకు ప్రధాన మంత్రులు, రాష్ట్రపతులు, పీఠాధిపతులు, స్వాతంత్ర సమర యోధులు, దలైలామ వంటి వారు కూడా పాల్గొనే వారు. ఆ మహా యోధుడు 2010 వ సంవత్సరం ఫిబ్రవరి 25 నాడు ఈ లోకాన్ని వదిలి వెళ్లారు.

# సుస్థిరాభివృద్ధిలో భారత్ ఎక్కడ!

ఐరాస చేపట్టిన 16 ప్రధాన ‘సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు (సస్టేనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్–2030 ‘ల ఆధారం భారత ప్రభుత్వ ‘నీతి ఆయోగ్(నేషనల్ ఇనిస్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫామింగ్ ఇండియా)’ అధ్యయనం చేసి దేశం సాధించిన ప్రగతికి సంబంధించిన ‘ఎస్‌డిజీ ఇండియా ఇండెక్స్ : 2023–24’ నివేదికను విడుదల చేశారు. ఎస్‌డిజీ ఇండియా సూచిక అధ్యయనానికి 113 ఇండికేటర్స్‌ను పరిగణనలోకి తీసుకున్నారు. ఐరాస 16 ఎస్‌డిజీ లక్ష్యాల సాధనలో భారత రాష్ట్రాలు, యూటీలు ప్రగతిని నమోదు చేసుకున్నట్లు వివరిస్తున్నారు. ఎస్‌డిజీ ఇండియా ఇండెక్స్ ప్రకారం 0–49 స్కోర్ నమోదు చేసుకున్న రాష్ట్రాలు/యూటీలను ‘ఆస్పిరెంట్స్’ అని, 50 – 64 స్కోర్ వస్తే ‘పెర్ఫార్మర్స్’ అని, 65 – 99 స్కోర్ నమోదైతే ‘ఫ్రంట్–రన్నర్స్’ అని, 100 స్కోర్ చేస్తే ‘అచీవర్స్’ అని వర్గీకరించారు. ఈ విశ్లేషణ ఆధారంగా రాష్ట్రాలు నమోదు చేసుకుంటున్న సమగ్రాభివృద్ధి తెలియడమే కాకుండా రాష్ట్రాలు/యూటీల మధ్య అభివృద్ధిలో పోటీతత్వం పెరుగుతుందని, వికసిత్ భారత్ ఏ 2047 సాధనకు ఉపకరిస్తుందని నీతి ఆయోగ్ స్పష్టం చేస్తున్నది. ఐక్యరాజ్యసమితి గుర్తించిన 16 సుస్థాభివృద్ధి లక్ష్యాలు–2030 జాబితాలో వరుసగా పేదరిక నిర్మూలన(నో పావర్టీ), జీరో హంగర్, ఆరోగ్యం – ప్రజాశ్రేయస్సు, నాణ్యమైన విద్య (క్వాలిటీ ఎడ్యుకేషన్), లింగ సమానత్వం (జెండర్ ఈక్వాలిటీ), సురక్షిత నీరు – పారిశుద్ధ్యం(క్లీన్ వాటర్ అండ్ సానిటేషన్), అందుబాటులో స్వచ్ఛమైన ఇంధనం/శక్తి(ఎఫర్డబుల్ అండ్ క్లీన్ ఎనర్జీ), గౌరవప్రద పని – ఆర్థికాభివృద్ధి (డీసెంట్ వర్క్ అండ్ ఎకనమిక్ డెవలప్‌మెంట్), పరిశ్రమలు, విలక్షణ ఆవిష్కరణలు, మౌళిక వసతులు (ఇండస్ట్రీ, ఇన్నోవేషన్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్), అసమానతల తగ్గింపు (రెడ్యూస్డ్ ఇన్‌ఈక్వాలిటీస్), సుస్థిర నగరాలు – పౌర సమాజం(సస్టేనబుల్ సిటీస్ అండ్ కమ్యూనిటీస్), భాధ్యతాయుత వినియోగం – ఉత్పత్తి (రెస్పాన్సిబుల్ కన్‌సంప్షన్ అండ్ ప్రొడక్షన్, క్లైమేట్ ఆక్షన్ (వాతావరణ పరిరక్షణ చర్యలు), జలచరాలు/జల జీవులు (లైఫ్ బిలో వాటర్), శాంతి, న్యాయం, బలమైన సంస్థలు (పీస్, జస్టిస్ అండ్ స్ట్రాంగ్ ఇనిస్టిట్యూషన్స్) అనబడే అంశాలను గుర్తించారు. ఎస్‌డిజీ భారత్ సూచిక : 2023–24 అధ్యయన నివేదిక ప్రకారం అన్ని సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో స్కోర్ 71 నమోదు కావడం హర్షదాయకమని, 2020–21లో 66, 2019–20లో 60, 2018లో 57 స్కోర్ మాత్రమే నమోదు కావడం జరిగిందని గమనించాలి. భారత దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు/యూటీలు ఎస్‌డిజీ అమలులో



పురోగతిని చూపించడం సంతోషదాయకం. ప్రభుత్వ పథకాల ప్రత్యక్ష అమలు ద్వారా పేదరిక నిర్మూలన(2021–22తో పోల్చితే 12 పాయింట్ల వృద్ధి), ఆర్థికాభివృద్ధి(7 సదపాయింట్ల వృద్ధి), వాతావరణ చర్యల(13 పాయింట్ల వృద్ధి), జల జీవులు(09 పాయింట్ల వృద్ధి) అంశాల్లో సత్ఫలితాలను చూపడం గమనించారు. ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు–2030 అంశాల్లో అత్యున్నత ఫలితాలను 79 పాయింట్ల స్కోర్‌తో కేరళ, ఉత్తరాఖండ్ రాష్ట్రాలు ‘ఫ్రంట్ రన్నర్స్’గా ముందు వరుసతో నిలిచాయి. అత్యల్ప పాయింట్లు 57 స్కోరుతో బీహార్, ఝూర?ండ్ రాష్ట్రాలు ‘పెర్ఫార్మర్స్’గా జాబితాలో చివర నిలిచాయి. మిగిలిన 32 రాష్ట్రాలు/యూటీలు ‘ఫ్రంట్ రన్నర్స్’గా 65 – 99 మధ్య స్కోర్‌ను నమోదు చేసుకున్నాయి. గతంతో పోల్చితే ఈ వర్గంలోకి అరుణాచల్, అస్సోమ్, ఛత్తీస్‌ఘర్, యూపీ, జె అండ్ కె, సిక్కిమ్, త్రిపుర, పంజాబ్, ఎంపీ, ఒడిసా అనబడే 10 రాష్ట్రాలు/యూటీలు తమ స్కోర్లను మెరుగుపరుచుకొని ఈ వర్గంలోకి చేరడం హర్షదాయకం. ఎస్‌డిజీ లక్ష్యాల సాధనలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పిఎం ఆవాస్ యోజన(4 కోట్ల గృహ నిర్మాణాలు), స్వచ్ఛ భారత్ మిషన్(11 కోట్ల మరుగు దొడ్ల నిర్మాణం), ఉజ్వల యోజన(10 కోట్ల ఎల్‌పిజీ కనెక్షన్లు), జల్ జీవన్ మిషన్(15 కోట్ల సురక్షిత నీటి కనెక్షన్లు), ఆయుష్మాన్ భారత్(30 కోట్ల మంది అనారోగ్యాలకు లబ్ధి), ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్(1.5 లక్షల రోగులకు ఆరోగ్య వసతుల కల్పన), పిఎం ముద్ర యోజన(యువతకు43 కోట్ల రుణాలు), సౌభాగ్య పథకం, పునరుత్పాదక శక్తి పథకం(గత దశాబ్దంలో దాదాపు 70 జీడబ్ల్యూ విద్యుత్తు ఉత్పత్తి), జాతీయ ఆహార భద్రత చట్టం(80 కోట్ల పేదలకు ఆహార భద్రత కల్పన), డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్(34 లక్షల కోట్ల నగదు వితరణ), స్కిల్ ఇండియా మిషన్(1.95 కోట్ల యువతకు స్కిల్లింగ్/అప్‌స్కిల్లింగ్/రీస్కిల్లింగ్), స్టార్ట్‌అప్ ఇండియా, జన్ ధన్ యోజన లాంటి పలు పథకాల అమలుతో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను అధిగమించే క్రమంలో మంచి ఫలితాలను నమోదు చేసుకున్నాయి. గతంతో పోల్చితే పేదరిక నిర్మూలన (2020–21లో 67, 2023–24లో 65 స్కోర్ పొందాయి), ఆర్థికాభివృద్ధికి గౌరవప్రద పని కల్పన, జల జీవుల అంశాల్లో మన రాష్ట్రాలు/యూటీలు మెరుగైన సత్ఫలితాలను నమోదు చేసుకున్నాయి. లింగ సమానత్వం, శాంతి/న్యాయ కల్పనలో తక్కువ వృద్ధిని చూపాయి. న్యాయమైన విద్య అందించడంలో భారత్ గతం కన్న 4 పాయింట్ల పెరుగుదలతో 61 స్కోర్‌ను పొందింది. ఐరాస ఎస్‌డిజీ అంశాల్లో భారత్ కొంత పురోగతిని ప్రదర్శించినప్పటికీ మరింత వేగంగా, స్థిరంగా సుస్థిరాభివృద్ధి నమోదు చేసి వికసిత్ భారత్–2047 లక్ష్యాలను ముద్దాడాలని ప్రతి భారతీయుడు కోరుకోవాలి, అమలుకు నడుం బిగించాలి.

## భవిష్యత్తుకు వారధి మాతృభాష

తెలుగు మాధ్యమాల దినోత్సవం ప్రతి సంవత్సరం సెప్టెంబరు 19న నిర్వహించబడుతుంది. తెలుగు మాధ్యమాలలో వాడుక భాషను విజయవంతంగా ప్రవేశపెట్టిన తాపీ ధర్మారావు గుర్తుగా ఆయన జన్మదినం రోజున ఈ దినోత్సవం జరుపబడుతుంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న విజ్ఞానాన్ని తెలుసుకోవడం, తెలుసుకున్న జ్ఞానాన్ని అనుభవాన్ని సంస్కృతిని, సంప్రదాయాన్ని తర్వాతి తరాలకు అందించడానికి ఉపకరించే సాధనం మాతృభాష. గతానికి వర్తమానానికి భవిష్యత్తుకు వారధి కూడా మాతృభాషే. భాష అనేది చరిత్ర గమనానికి, సామాజిక పరిణామానికి మూలాధారం. మాతృభాష అనగా శిశువుకు తల్లి ఉగ్గుపాలతో నేర్పినటువంటి భాష. ఈ మాతృభాష ప్రతి శిశువుకు సహజంగా ఎలాంటి ప్రయత్నం అవసరం లేకుండానే వస్తుంది. మాతృభాష ద్వారా నేర్చుకున్న విద్య సులభంగా అవగత మవుతుంది. అంతేకాక విద్యార్థిలో ఉన్న సృజనాత్మక శక్తులను వెలికి తీస్తుంది. తద్వారా ఇతర భాషలు నేర్చుకోవడానికి మాతృ భాష ఎంతో సహాయకారిగా ఉంటుంది. ప్రాథమిక స్థాయిలో మాతృభాషా మాధ్యమం అనివార్యమైన అవసరమని భారత రాజ్యాంగం (అధికరణం 350 ఎ), కొఠారీ కమిషన్ చెప్పింది. 2010లో భారత ప్రభుత్వం తెచ్చిన విద్యాహక్కు చట్టం విభాగం 29(2)లో ఎలిమెంటరీ స్థాయిలో వీలైనంత వరకు మాతృభాషా మాధ్యమాన్నే అమలు చేయాలని నిర్దేశించింది. నూతన జాతీయ విద్యా విధానం (2020) కూడా ఐదవ తరగతి వరకు మాతృభాష లోనే బోధన జరగాలి అని చెబుతోంది. అంతర్జాతీయ సంస్థలన్నీ– యునెస్కో, వరల్డ్ బ్యాంక్, వరల్డ్ డిక్లరేషన్ ఆన్ ఎడ్యుకేషనల్ ఫరాల్ (ఎఫ్ఎఫ్ఏ) జనరల్ అసెంబ్లీ లాంటి సంస్థలన్నీ పిల్లలకు ప్రాథమిక విద్యని మాతృభాషలో నేర్చుకునే హక్కుందని నిర్ధారించాయి. ప్రాథమిక స్థాయి వరకు తెలుగు మాధ్యమం లోనే విద్యాబోధన చేసి 6వ తరగతి తరువాత ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టాలని, తెలుగు, ఆంగ్ల మాధ్యమాలు రెండింటినీ కొనసాగిస్తే ఎవరికి ఇష్టమైన మాధ్యమంలో వాళ్లు విద్యాభ్యాసం చేస్తారనేది అనేకమంది వాదన. వాస్తవానికి తెలుగు మాధ్యమాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నది తెలుగు జాతి. ప్రపంచంలో “మా తల్లి భాష మాకొద్దు, ఇతర భాషల ముద్దు” అని చెప్పగలిగే జాతి ఏదైనా ఉంది అంటే నిస్సిగ్గుగా అది తెలుగు జాతి మాత్రమే. “తెలుగుకు” పట్టిన ఈ “తెగులు” ఈనాటిది కాదు. కాలక్రమేణ, అవిభక్త ఆంధ్ర దేశం పూర్తిగా మారిపోయి ప్రస్తుతం ఆంగ్ల దేశంగా రూపుదిద్దుకుంటోంది. ఆంగ్లమాధ్యమంలో చదివితే పిల్లలు గొప్పవారు కాగలరని, తెలుగు మాట్లాడితే చులకన అనే భావన వల్ల, ఆంగ్ల భాషకు ప్రాధాన్యత పెరిగి, తెలుగు భాష నిరంతర నిర్లక్ష్యానికి గురి అవుతున్నది.

# చౌకబారు మాటలతో బిజెపికి ప్రమాదం.

## వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి.

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** రాహుల్ గాంధీని విమర్శిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని, బిజెపి నాయకుల చౌకబారు మాటలతో వెంటిలేటర్ పై నడుస్తున్న బిజెపికి ప్రమాదమని వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డిఅన్నారు. కాబోయే భావిభారత ప్రధాని, పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై బీజేపీ నాయకులు ఢిల్లీ మాజీ ఎమ్మెల్యేతన్వీదర్ సింగ్ చేసిన వివాదస్పద వ్యాఖ్యలపై వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తీవ్రంగా స్పందించారు. బుధవారం వనపర్తి జిల్లా ఖిల్లా ఘణపురం మండలం కేంద్రంలో మండల పార్టీ శ్రేణులతో కలిసి ఆయన తన్వీందర్ సింగ్ దిష్టిబొమ్మ దహనం కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...రాహుల్ గాంధీ బయటకు వస్తే చంపేస్తామని, ఇందిరా గాంధీకి పట్టిన గతే నీకు పడుతుందని బహిరంగంగా మాట్లాడినా తన్వీందర్ సింగ్ ను వెంటనే అరెస్టు చేసి జైల్లో ఉంచాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వం ఇప్పటి వరకు ఈ విషయంలో కనీసం స్పందించలేదని ఎమ్మెల్యే మండిపడ్డారు. కార్యక్రమంలో జిల్లా గణపురం మండల మాజీ ఎంపీపీ వెంకటయ్య, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్యాంసుందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



# నాగేపల్లి గ్రామంలో అటకెక్కిన పారిశుధ్యం





**అగ్నిధార న్యూస్ మంథని :** మంథని మండలం నాగేపల్లి గ్రామంలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారిందని బిజేవైఎం మండల అధ్యక్షుడు తోటపల్లి లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలో వీధి దీపాలు లేక అంధకారం రాజ్యమేలుతున్నదని అన్నారు. చీకట్లో విష జంతువులు పాములు సంచరిస్తున్నాయని ప్రజలు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందన్నారు. కొద్ది రోజుల క్రితం వీధి కుక్కల దాడిలో చిన్నారులు గాయపడి ఆసుపత్రి పాలైన సంఘటన ఉందన్నారు. గ్రామంలో పోచమ్మ గుడి చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగి గుడి కనిపించడం లేదని అన్నారు. రోడ్లపై గుంతలు పూడ్చకపోవడంతో నీళ్లు చేరి దోమలు వ్యాప్తి చెంది జ్వరాలు ప్రబలుతున్నాయని అన్నారు.మురుగు కాలువల వెంట బ్లీచింగ్ పౌడర్ చల్లడం లేదన్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాల సమస్యల పరిష్కారంలో గ్రామ కార్యదర్శి శ్రద్ధ చూపించడం లేదని ఆరోపించారు. సంబంధిత అధికారులు నాగేపల్లి గ్రామ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని కోరారు.

# శతజయంతి ఉత్సవాలను విజయవంతం చేయండి



## - కొండేల మారుతి

**అగ్నిధార న్యూస్ మంథని :** అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని మంథని విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షుడు కొండేల మారుతి పేర్కొన్నారు.బుధవారం మంథని పట్టణంలోని మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... అక్కినేని నాగేశ్వరరావు శత జయంతి ఉత్సవాలను పట్టణంలోని మంథని ఫ్రెండ్స్ క్లబ్ ఆవరణలో ఈనెల 20న నిర్వహించడం జరుగుతుందని, ఈ సంస్కృతిక కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున సినీ అభిమానులు,కళాకారులు, నాగేశ్వర ఆత్మీయులు, గాయకులు, కవులు, సినీ పరిశ్రమకు చెందినవారు, ఈ కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.అదేరోజు జాయింట్ ఆక్షన్ కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందని,ఆ కమిటీ ద్వారా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి అవసరమైన వారికి అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా ఈనెల 22న ఫ్రెండ్స్ క్లబ్ ఆవరణలో తెలంగాణ ఉద్యమకారులకు సత్కార కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల సత్కార పోస్టర్ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రామడుగు మారుతి, గాండ్ల బాపు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబ సభ్యులకు పరామర్శ

## బృంగి ఆనంద్ కుమార్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పని చేసే ఖరీమ్ కుమారుడు ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకొని మరణించడం జరిగింది . ఈ విషయం తెలుసుకున్న కలవ్యకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ ప్రభుత్వ ఆసుపత్రికి వెల్లి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 ఆర్థిక సహాయం అందజేశారు . ఈ కార్యక్రమంలో,కౌన్సిలర్ లు శానావాజ్ ఖాన్, ఎజస్, నాయకులు రమాకాంత్ రెడ్డి,రేష్మ, రెహానా, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, తదితరులు ఉన్నారు.

# టాస్క్ సిఓఓగా బాధ్యతలు స్వీకరణ

## సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**అగ్నిధారన్యూస్ (కల్వకుర్తి) :** హైదరాబాదులోని టాస్క్ (తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్) చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ గా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిని నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా బుధవారం టాస్క్ కార్యాలయంలో టాస్క్ సి.ఇ.ఓ. శ్రీకాంత్ సిన్హా చేతుల మీదుగా నియామక పత్రం తీసుకోనీ కల్వకుర్తి నియోజకవర్గ అభిమానుల,కార్యకర్తల సమక్షంలో టాస్క్ సి.ఓ.ఓ. గా బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుకి కృతజ్ఞతలు తెలుపుతూనా మీద నమ్మకంతో అప్పగించిన టాస్క్ సి.ఓ.ఓ.బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూమన రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యంగా కల్వకుర్తి నియోజకవర్గ ప్రాంతానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నా వంతుగా నేను నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాల కల్పనకు కృషి చేస్తానని తన కోసం వచ్చిన ప్రతి ఒక్క కార్యకర్తకు,అభిమానులకు, శ్రేయోభిలాశులకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో,ఐక్యత ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణా రెడ్డి తో పాటు కల్వకుర్తి నియోజకవర్గ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నియామకంలో అన్యాయం

## మల్లెపాకుల సైదయ్య ఆరోపణ..



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి):** కల్వకుర్తి ప్రభుత్వ డిగ్రీ మోడల్ కాలేజీలో అధ్యాపకుల నియామకంలో అన్యాయం జరిగిందని వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ప్రైవేట్ లెక్చరర్ మల్లెపాకుల సైదయ్య ఎం, ఎ తెలుగు ఎం ఈ డి యు, జి, ఎస్, నెట్ హర్హత తో కల్వకుర్తి మోడల్ డిగ్రీ కళాశాల లో అతిథి ఆధ్యాపకుల నియామకానికి నోటిఫికేషన్ ఇవ్వడంతో తెలుగు సబ్జెక్టు కోసం దరఖాస్తు చేయడం జరిగింది అన్నారు . తేదీ-12-09-24 వ నాడు కళాశాలలో ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగింది అన్నారు . ఇంటర్వ్యూకి నేను డి ,ఈ, ఎం,ఓ ఇచ్చాను అన్నారు.నాకు డిగ్రీ కళాశాలలో ఐదు సంవత్సరాలు పని చేసిన అనుభవం ఉంది అని తెలిపారు. అదేవిదంగా 2017 లో జాతీయ స్థాయిలో నిర్వహించిన పరీక్ష యు జి సి,నెట్ లో క్వాలిఫైడ్ కావడం జరిగింది అన్నారు. కానీ నాకంటే తక్కువ క్వాలిఫైడ్ సెట్ అదేవిధంగా కళాశాలలో పనిచేసిన అనుభవం లేని,ఒక నాన్ లోకల్ వ్యక్తిని పోస్టుకు ఎంపిక చేసుకుని నాకు తీవ్ర అన్యాయం చేశారు అని ఆవేదన వ్యక్తం చేశారు.దీనిలో కళాశాల ప్రిన్సిపల్ శార్వాని, ఫిజిక్స్ లెక్చరర్ శ్యామ్, సుందర్ , పొలిటికల్ సైన్స్, జగదీశ్వర్ రెడ్డి, నాకు తీవ్ర అన్యాయం చేసి ఘోరంగా అవమాన పరిచారు అన్నారు.నా అర్హతకు రావలసిన పోస్టును వేరే వాళ్లకు ఇచ్చి విద్యార్థులకు తీవ్ర అన్యాయం చేయడం జరిగింది న్యాయం చేయాలని కోరారు. ఒక వేళ న్యాయం జరగకపోతే ఈ విషయం పై ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఎంత వరకైనా పోరాడుతానని బాధితుడు సైదయ్య అన్నారు.

# ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆర్థిక సహాయం



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** గోపాల్పేట్ మండల కేంద్రంలో వారం క్రితం షార్ట్ సర్క్యూట్ తో ప్రసాద్ ఫోటో స్టూడియో దగ్ధమైంది.ఈ ప్రమాదంలో బాధితుడికి రూ.2.50 లక్షలకు పైగా నష్టం వాటిల్లింది. విషయం తెలుసుకున్న వనపర్తి ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ తరపున బాధితుడికి ఎల్ఈడి మానిటర్ ను బుధవారం అందజేశారు.ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు రాము మాట్లాడుతూ నష్టపోయిన బాధితుడికి ఆర్థిక సహాయం అందజేయాలని,ఆర్థికంగా వెనుకబడిన ఫోటోగ్రాఫర్లకు షరతులు లేకుండా లోన్ లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు యాదగిరి, నిరంజన్, కోశాధికారులు బాలు, శ్రీనివాస్, మాజీ సెక్రెటరీ చంద్రశేఖర్, సీనియర్ ఫోటోగ్రాఫర్ రఫీ,కుటుంబ భరోసా ఇంచార్జ్ సూరి, సహాయ కార్యదర్శి నజీర్, ఈశ్వర్, సోషల్ మీడియా ఇన్చార్జ్ శ్యామ్లాల్, ఫోటోగ్రాఫర్స్ వివిచారి, రాజు, రమేష్, రవి సాగర్, సుంకరి రాము, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏదుట్లలో పెద్ద ఎత్తున సభ్యత్వాలు.



**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా : :** వనపర్తి జిల్లా గోపాల్పేట్ మండలం ఏదుట్ల గ్రామంలో బిజెపి మండల అధ్యక్షుడు తిరుపతి రెడ్డి అధ్యక్షతన బిజెపి సభ్యత నమోదు కార్యక్రమం ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యక్షులు రామన్నగారి వెంకటేశ్వర్ రెడ్డి హాజరై సభ్యత్వం గురించి దిశా నిర్దేశం చేశారు బిజెపి సభ్యత్వం చేయడం వలన అనేక సంక్షేమ పథకాలు నేరుగా మీ సెల్ ఫోన్లలో వస్తాయని అదేవిధంగా రాబోయే రోజుల్లో నరేంద్ర మోడీ ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అర్హులైన పేదలందరికీ నేరుగా మొబైల్ ద్వారా తెలియజేస్తారని ఆయన వివరించారు. ప్రపంచంలోనే ఎక్కువ సభ్యత్వాలు కలిగి ఉన్న ఏకైక పార్టీ బిజెపి అని ఈసారి అంతకు రెట్టింపు చేయాలనే సంకల్పంతోనూ ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేస్తూ సభ్యత్వం చేస్తున్నారని వనపర్తి నియోజకవర్గంలో పార్లమెంట్ ఎన్నికల్లో 62,000 వేలకు పైగా ఓట్లు వచ్చాయని తెలియజేశారు ప్రజలు బిజెపి వైపు ఉన్నారని నరేంద్ర మోడీ ని ఆదరిస్తున్నారు కాబట్టి గోపాల్పేట్ మండలంలో పెద్ద ఎత్తున సభ్యత్వం చేయాలని ఈ సభ్యత కార్యక్రమంలో నారాయణ మాజీ సర్పంచ్, రాకాసి అరవింద్ రెడ్డి గోపాల్పేట్ మండల మాజీ అధ్యక్షులు నవీన్, మల్లయ్య, యువతీ యువకులు పాల్గొని సభ్యత్వం చేయించడం జరిగింది.

# గణేష్ నిమజ్జనంలో భగవద్గీతల పంపిణీ చేసిన బిజెపి నాయకులు



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** వనపర్తి లోని 25వ వార్డు ఎన్టీఆర్ కాలనీ లో ఏర్పాటుచేసిన గణేష్ నిమజ్జన ఊరేగింపులో బిజెపి నాయకులు పాల్గొని నిర్వాహకులకు భగవద్గీతలను పంపిణీ చేసి గీత సారాంశాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, బిజెపి కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, బిజెపి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము రాయన్న సాగర్ విజయ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గణేష్ నీ శోభ యాత్ర



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి పట్టణంలోని అంబేద్కర్ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన గణనాథునికి కాలనీ వాసుల ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టణం లోని వివిధ కాలనీలో కోలాటాలు బతుకమ్మ డిజె పాటలతో ఊరేగింపు నిర్వహిస్తూ ఘనంగా శోభయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వినాయక మండపం నిర్వాహకులు,అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు,కాలనీ వాసుల, పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



### ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండలం చుక్కాపూర్ గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. డాక్టర్ అఖిల్ డాక్టర్ అనిల్ మరియు కామినేని హాస్పిటల్ ఆధ్వర్యంలో, 261 మందికి డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ బిపి షుగర్ జలుబు దగ్గు వైరల్ ఫీవర్ వంటి వ్యాధుల బారిన వారికి మందులు అందజేసి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో, మాజీ మార్కెట్ చైర్మన్ నాల్లపురం శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ ల సంఘం మాజీ అధ్యక్షులు గోపాల్ నాయక్, మాజీ సర్పంచ్ లలిత జోతయ్య, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లక్ష్మారెడ్డి, జూలూరు రమేష్, కొండల్ రెడ్డి, శేఖర్ రెడ్డి, పాండు రెడ్డి, మదుసూదన్ రెడ్డి, కే ఓంకారం, విరేష లింగం, మాజీ ఎంపీటీసీ యాదయ్య, శ్రీధర్ రెడ్డి, మల్లా రెడ్డి, బాల మల్లేష్, మాజీ సర్పంచ్ లక్ష్మణ్ నాయక్ సింగిల్ విండో డైరెక్టర్ దేవుల నాయక్ మల్లేష్ రమేష్ నరేష్ రెడ్డి, కలూరి మల్లేష్, లక్నమోని శ్రీను, టీ మల్లేష్, జి కృష్ణయ్య, కిషోర్ నాయక్ పాండు నాయక్ టీ శ్రీను, ఎల్ శ్రీను, బైకని శ్రీశైలం, మల్లేష్, తుమ్మ రమేష్, దారమోని గణేష్ అశోక్ గౌడ్, పత్రికా మిత్రులు ఎ ఎన్ ఎం ఆశా వర్కర్లు నాయకులు వెంకటేష్ అన్న మిత్రమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** వెల్దండ మండలం కొట్ర గ్రామ నివాసి బుత్కురి కృష్ణయ్య తండ్రి చంద్రయ్య మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు గుండెపోటుతో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు పొనుగోటీ రవిందర్ రావు కృష్ణయ్య మృతదేహానికి నివాళులర్పించి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ మీ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని కుటుంబానికి భరోసా ఇచ్చి 10.000 రుపాయలు మృతుని భార్య ఎల్లమ్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కడారి శ్రీను, బుత్కురు రవీందర్, కొప్పు వెంకటయ్య ,మడ్డి అంజయ్య, కావట్టి ఆంజనేయులు, బుత్కురు రవి, మైనార్టీ నాయకులు ఎండి దస్తగిరి,పాల్గొన్నారు.

# ఎన్సీపీ పార్టీ మద్దతు కోరిన సింగరేణి మారు పేర్ల బాధితులు.




**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** రామగుండం నియోజకవర్గంలో మారు పేర్లతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న సింగరేణి కార్మిక వారసులు, వారు చేస్తున్న పోరాటానికి మద్దతునివ్వాలని, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్ కు, జిల్లా అధ్యక్షులు గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర కు ఎన్సీపీ పార్టీ ఉత్తర తెలంగాణ కేంద్ర కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సింగరేణి కార్మికుల వారసులు వారు పడుతున్న భాదలను తెలియజేస్తూ" మారు పేర్లతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని, ఆర్.ఎల్.సీ సమావేశంలో 14 కార్మిక సంఘాలు మారు పేర్ల సమస్యలను పరిష్కరించడానికి సంతకాలు కూడా చేయడం జరిగిందని, కానీ తమ సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే తరహాలో ఉన్నదని, మారు పేర్ల సమస్యలను పరిష్కారం చేయాలని, ఆర్జీ 1 జీయం ఆఫీస్ వద్ద 20వ తారీఖు తలపెట్టిన నిరసన కార్యక్రమానికి ఎన్సీపీ పార్టీ తరఫున మద్దతు తెలిపి, నిరసన కార్యక్రమంలో పాల్గొనాలని వారు కోరుతూ, అనంతరం వినతిపత్రం అందజేసినారు. ఈ సందర్భంగా గోలివాడ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ " సింగరేణీ కార్మిక మారు పేరు సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ఎన్సీపీ పార్టీ మద్దతు తెలుపుతుందని, చేసే పోరాటాలలో, కార్యక్రమాలలో పాల్గొంటామని, మారు పేరు సమస్యతో సుమారు 20000 మందికి పైగా సింగరేణి కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యను పరిష్కారం చేయాల్సిన భాద్యత సీయం రేవంత్ రెడ్డి పైన ఉన్నదని, సమస్య పరిష్కారం అయ్యేవరకు పోరాటం ఆపకూడదని" అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సీపీ పార్టీ జిల్లా నాయకులు చెన్నూరి నాగరాజు, మొలుగూరి మహేష్, సింగరేణీ కార్మిక మారు పేర్ల భాదితులు లక్క శ్రావణ్ , మాచర్ల నవీన్ కుమార్ , కాసు బీరయ్య , కే రాజన్న , పొన్నం వెంకటేష్ ,చాట్ల సదానందం, శనగరపు శ్రీనివాస్,వేగలపు సునీల్ కుమార్, బుగ్గా అరుణ్ కుమార్, తిరుమల శ్రీనివాస్ బొమ్మక రాజయ్య, పి.ఐలయ్య, సత్తన్న తదితరులు పాల్గొన్నారు.

# సుంకీరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి- హైదారాబాద్) :** ఈరోజు హైదారాబాద్ లో నీ తెలంగాణ రాష్ట్ర అకాడమీ ఫర్ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ టాస్క్ సి. ఓ. ఓ. గా బాధ్యతలు చేపట్టిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నీ ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. ఈకార్యక్రమంలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు సందీప్ కుమార్ ,యూసుఫ్ బాబాగణేష్,శ్రీపతి,హస్సన్,శేకర్, శ్రీను నాయక్, శేఖర్ గౌడ్, పాల్గొన్నారు.

# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్ :** గండీడ్,: గండీడ్ మండలం వెన్నచేడ్ గ్రామానికి చెందిన వడ్ల అర్జున్ అనే వ్యక్తి గుండెపోటుతో చనిపోయాడు అతనికి నలుగురు కూతుర్లు, ఉన్నారు. తమ స్నేహితుడు ఆకస్మికంగా గుండెపోటుతో చనిపోయాడని విషయం తెలుసుకున్న వెన్న చెడు ఉన్నత పాఠశాల 1998 సంవత్సరం పదవ తరగతి మిత్రులందరూ కలిసి ఆయన అంత్యక్రియలకు 23వేలు ఆర్థిక సాయం కుటుంబసభ్యులకు అందజేసి అధైర్య పడవద్దు ధైర్యంగా ఉండాలని చెప్పారు. కష్టాల్లో ఉన్నప్పుడు ఇలా స్నేహితులందరూ కలిసి ఆర్థిక సహాయం చేయడం అభినందనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు

# పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి.




**-పెండింగ్ లో ఉన్న డి. ఏ.లను వెంటనే విడుదల చేయాలి**

**-పి.ఆర్.సి. నీ అమలు చేయాలి**

**టి ఎస్ యు టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రవికుమార్**

**:సి.పి.ఎస్.విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని**

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్:** పెండింగ్ లో ఉన్న డి. ఏ.లను వెంటనే విడుదల చేయాలని, పి.ఆర్.సి త్వరగా అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీ.ఎస్.యు.టీ.ఎఫ్.) జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రవికుమార్ డిమాండ్ చేశారు. బుధవారం నాడు గండీడ్ మరియు మహ్మదాబాద్ మండలాల్లో వివిధ పాఠశాలలో సభ్యత్వ క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సి.పి.ఎస్.విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని రద్దు చేసేవరకు పోరాటం ఆగదని ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని లేదంటే యుటిఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వంపై ఉద్యమం తప్పదని హెచ్చరించారు. చేశారు. ఈ కార్యక్రమంలో గండీడ్ మండల అధ్యక్షులు గంట శ్రీనివాసులు,ప్రధాన కార్యదర్శి గోవిందు,మహ్మదాబాద్ మండల అధ్యక్షులు వెంకటయ్య,ప్రధాన కార్యదర్శి సాయన్న,మండల కార్యదర్శి కురుమ య్య తదితరులు పాల్గొన్నారు

# మెడికల్ కాలేజీలో ఏం జరుగుతుంది...






**వేధింపులకు పాల్పడుతున్న వారిని శిక్షించాలి**

**మెడికల్ కళాశాలలో మహిళలపై వేధింపులు అరికట్టాలి.**

**పోలీస్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలి.**

**స్వచ్ఛంద సంఘాల ఐక్యవేదిక డిమాండ్,**

**అగ్నిధారన్యూస్,( రామగుండం):** గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ మెడికల్ కళాశాలలో రోజురోజుకు కాంట్రాక్టు పద్ధతిన పనిచేస్తున్న మహిళలపై లైంగిక వేధింపులు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రామగుండం నియోజకవర్గ స్వచ్ఛంద సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో బుధవారం రోజున మెడికల్ కళాశాల ముందు నిరసన తెలిపారు. అనంతరం సామాజిక కార్యకర్త మద్దెల దినేష్, కార్పొరేటర్ ఐత శివకుమార్, ఐక్య స్వచ్ఛంద సంఘాల వేదిక ఉపాధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ మాట్లాడుతూ... గోదావరిఖనిలోని రాజకీయ పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున గతంలో పోరాటాలు చేసి సింగరేణి ద్వారా మెడికల్ కళాశాల సాధించుకుంటే అందరికీ నాణ్యమైన వైద్యం వైద్య విద్య, ఉద్యోగ ఉపాధి అవకాశాలు దొరుకుతాయని పెద్ద ఎత్తున పోరాటాలు చేసి సాధించుకున్న ఘనత ఈ పారిశ్రామిక ప్రాంత ప్రజలది అన్నారు. అయితే మెడికల్ కళాశాల నిర్వహణ పూర్తి కావడంతో కాంట్రాక్టు విభాగంలో ఇతర ప్రాంతానికి చెందిన వారికి ఏజెన్సీ ద్వారా కాంట్రాక్ట్ అప్పగిస్తే పారిశుద్ధ్య విభాగం సెక్యూరిటీ విభాగం కాంట్రాక్టు తరఫున ఉద్యోగాల్లోకి తీసుకున్న తరుణంలో కొంతమంది అధికార పార్టీకి చెందినవారు కాంట్రాక్టు పద్ధతిన సూపర్వైజర్లుగా చేరి నాయకుల అండదండలు ఉన్నాయని కాంట్రాక్ట్ పద్ధతిన పనిచేస్తున్న ఆడపిల్లలను లైంగిక వేధింపులకు గురి చేస్తూ... అధికార పార్టీని అడ్డం పెట్టుకుంటూ పనిచేస్తున్న స్థలాలలో మహిళలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ నానారకాలుగా వేధింపులకు పాల్పడటం సభ్య సమాజం తలదించుకునేలా చేయడం సరైన పద్ధతి కాదని, ఆడపిల్లలపై వేధింపులకు గురి చేస్తున్న వారిపైన కఠిన చర్యలు తీసుకొని శిక్షించాలన్నారు, గత రెండు నెలల క్రితం, హాస్పటల్లో జరిగి కార్యక్రమాలు వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడం జరిగిందని, అయినప్పటికీ కూడా అటు కాంట్రాక్టర్ ఇటు ప్రిన్సిపల్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం అన్నారు. అది మరవకముందే మరొక సూపర్వైజర్ ఒక మహిళ పై అసభ్యకరంగా ప్రవర్తిస్తూ లైంగిక వేధింపులకు పాల్పడటం సిగ్గుచేటని ఇంతవరకు కనీసం కాంట్రాక్టర్, ప్రిన్సిపాల్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు? సూపర్వైజర్లు, కాంట్రాక్టర్ ప్రిన్సిపల్ కుమ్మక్కై మెడికల కళాశాలలో కష్టపడి చిన్నాచితక పనులు చేసుకునే మహిళలను టార్గెట్ చేస్తూ వారు ఎదురు తిరిగి ప్రశ్నిస్తే ఉద్యోగాల నుండి తొలగించడం అలవాటు చేసుకున్నారని గత మూడు నెలల కింద ముగ్గురు ఆడపిల్లలను ఎందుకు తొలగించారు..? ఇప్పటికీ అర్థం కాని పరిస్థితి, వారికి ఎలాంటి రాజకీయ అండదండలు లేనందునే తొలగించడం జరిగిందన్నారు. ఇప్పటికైనా ప్రిన్సిపల్ అందరిని సమానంగా చూడాలని రాజకీయ పార్టీ నాయకుల అండదండలు ఉన్న వారిని ఒక రకంగా, కాంట్రాక్టర్ను ఒక రకంగా, లేబర్ లను ఒక రకంగా చూడడం మానుకోవాలని అదేవిధంగా కాంట్రాక్టర్ అర్హులైన వారిని తీసుకోవాలని అర్హత లేని వారిని కూడా ఉద్యోగాల్లోకి తీసుకొని ఇలాంటి వాటికి పాల్పడుతున్న వారిని ప్రోత్సహిస్తున్నారా....? అనే అనుమానం వ్యక్తం అవుతుందని ఆరోపించారు. అసలు మెడికల్ కళాశాలలో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి సింగరేణి యాజమాన్యం దాదాపు 520 కోట్ల రూపాయలకు పైగా కార్మికులు కష్టపడి లాభాలు చేస్తే మెడికల్ కళాశాల కోసం డబ్బులు వెచ్చిస్తే ప్రతి రూపాయి కార్మికులకు కార్మికుల కుటుంబాలకు ఇక్కడి ప్రాంత ప్రజలకు లెక్క చెప్పాలని డిమాండ్ చేశారు. మరల ఆడపిల్లలపై ఇలాంటివి పునరావృతం అయితే పోలీసులు కఠినమైనటువంటి చట్టాలు తీసుకొచ్చి శిక్షలు విధించేలాగా చూడాలని డిమాండ్ చేశారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ మెడికల్ కళాశాల పైన, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని మెడికల్ కళాశాల ఆవరణలో పోలీస్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ మౌనం వీడాలని ఇలాంటి చర్యలను ప్రోత్సహించకుండా కఠినమైనటువంటి చర్యలు తీసుకోవాలని లేని యెడల ప్రిన్సిపల్ ని బదిలీ చేయాలని డిమాండ్ చేశారు.

# డిటిఎఫ్ కమాన్ పూర్ మండల శాఖ నూతన కార్యవర్గం ఏర్పాటు



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్, :** మండల కేంద్రంలోని స్థానిక ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మండల కౌన్సిల్ సమావేశంలో కమాన్ పూర్ మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యవర్గంలో మండల శాఖ అధ్యక్షులుగా కె.సదయ్య , ప్రధాన కార్యదర్శిగా కె.రాజు, ఉపాధ్యక్షులుగా యస్. పుష్పలత, యం.శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శులుగా యస్.స్వరూప రాణి, కె.శ్రీనివాస్, యం.రాజు జిల్లా కౌన్సిలర్లుగా షేక్ షంశోద్దీన్, వి. మల్లేశ్వర్ రావు, జి.రమేష్ ఆడిట్ కమిటీ కన్వీనర్ గా సి.హెచ్.గంగారాం,సభ్యులుగా టి .శంకర్, పి.రవి కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి. శ్యామ్,గౌరవ అతిథులుగా జిల్లా అధ్యక్షులు ఎం. రామ్ కిషన్ రావు ,ఉపాధ్యక్షులు షేక్ షంశు ద్దీన్, జిల్లా కమిటీ సభ్యులు వి. మల్లేశ్వర్ రావు హాజరయ్యారు. ఎన్నికల అధికారిగా ఎ.రాజమౌళి, ఎన్నికల పరిశీలకులుగా బోయిని కిరణ్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ కార్యకర్తలు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అందరు నూతన కార్యవర్గాన్ని అభినందిస్తూ విద్యారంగా, ఉపాధ్యాయ రంగ సమస్యల పరిష్కారం కొరకై ఉన్నతాధికారులకు తగు ప్రాతినిధ్యం వహించాలని కోరారు.

# మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**అగ్నిధార న్యూస్ పెద్దపల్లి:** పెద్దపల్లి మున్సిపల్ 10వ వార్డు పరిధిలోని రంగంపల్లికి చెందిన జంపయ్య ఇటీవల ఎల్లమ్మ గుండమ్మ,చెరువులో మృతి చెందిన విషయం తెలిసిందే. పెద్దపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్లో 2003 జంపయ్యతో కలిసి చదువుకున్న తోటి విద్యార్థులు బుధవారం రోజు అతని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి ఉదారతను చాటుకున్నారు. మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. తమతో కలిసి చదువుకున్న చిన్ననాటి మిత్రుడు జంపయ్య ఆకాల మరణం పట్ల విచారం వ్యక్తం చేశారు. జంపయ్య కుటుంబానికి 10 వేల 600 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పదవ తరగతి వరకు కలిసి చదువుకున్న పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు.

**అగ్నిధార న్యూస్, భీమారం మండలం, సెప్టెంబర్ 18:** జగిత్యాల జిల్లా భీమారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, సింగిరెడ్డి నరేష్ రెడ్డి, మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏనుగు రమేష్ రెడ్డి, ఉపాధ్యక్షుడు మార్గం నరసారెడ్డి గార్ల ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ బుధవారం జన్మదిన సందర్భంగా ఉచిత రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి కేక్ కట్ చేయడం జరిగింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, ఆ దేవుని ఆశీస్సులు ఎల్లవేళలా ఆది శ్రీనివాస్ పై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, జిల్లా నాయకులు నీరటి మల్లేశం, ఉరుమడ్ల లక్ష్మణ్, మండల ఉపాధ్యక్షుడు తోకల నర్సయ్య, పుప్పాల కొమురయ్య, బిసి సెల్ అధ్యక్షుడు ముంజ కిషన్, కిసాన్ సెల్ అధ్యక్షుడు ఏలేటి మహేష్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు దాసరి గణేష్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి సయ్యద్, మండల అధికార ప్రతినిధి ఏనుగంటి హరీష్, సోషల్ మీడియా ఇంచార్జ్ భూరం అరుణ్, గ్రామ శాఖ అధ్యక్షుడు



బక్కురి నరేష్, సీనియర్ నాయకులు చెక్కపల్లి సంజీవ్, చెక్కపల్లి శంకర్, పెద్దిరెడ్డి స్వామి, పల్లి భూమయ్య, పిడిమల్ల గంగాధర్, పడాల వెంకట చారి, కొత్తపెల్లి అజయ్, ఎండి మబ్బుల్, గడ్డం జీవన్, ఎండి చాంద్, దువ్వాస గంగాధర్, ఆవ సాగర్, పుట్ట రాజేందర్, బైరి శ్రీకాంత్, సురకంటి రాజారెడ్డి, మిట్టపల్లి రాజిరెడ్డి, చుక్క తిరుపతి, నారాయణ, ఉమ్మడి రవి, బైరి అంజయ్య, సూర మహేష్, ఆవ శంకర్, బందెల గంగాధర్, పుల్లూరి దేవయ్య, గంగాధర్, గుగ్గిళ్ళ గంగాధర్, దుంపెట నర్సయ్య, నాంచారి ప్రశాంత్, గొల్లపల్లి వెంకటేష్, ఉరుమడ్ల నర్సయ్య, గడ్డం జలంధర్ రెడ్డి, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, చేపూరి నాగరాజ్, మాదం వినోద్ తదిరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థ పూర్తి పారదర్శకంగా అవినీతి రహితంగా ఉండాలి.

**అగ్నిధార(రామగిరి మండలం) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామగుండం అర్జీ త్రీ పరిధిలో అవినీతి, అక్రమాలకు సింగరేణిలో స్థానం లేదు.అవినీతి నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలి.అన్ ఫిట్ చేయిస్తామని అక్రమాలకు పాల్పడే వారి సమాచారం ఇస్తే 10 వేల నజరానానాణ్యత పాటించని అధికారులు,కాంట్రాక్టర్లు, ఏజెన్సీలపై కూడా కఠిన చర్యలువిజిలెన్స్ విభాగంపై సమీక్షలో సంస్థ సీ.ఎం.డీ ఎన్ బలరామ్ స్పష్టీకరణ సింగరేణి సంస్థ పూర్తి పారదర్శకం గా,అవినీతి రహితంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ కొంతమంది అక్రమార్కులు అమాయకులైన కార్మికుల్ని మోసం చేస్తున్నారని తెలుస్తోందని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సంస్థ సీఎండీ ఎన్. బలరామ్ హెచ్చరించారు.ఇప్పటికే మెడికల్ బోర్డు పేరిట అక్రమాలకు తావు లేకుండా రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ నేర దర్యాప్తు సంస్థలతో దర్యాప్తు చేయించడం జరిగిందన్నారు. ఇటీవల మెడికల్ బోర్డు ప్రక్రియలో దళారుల పై సీఐడీ నివేదిక ఇచ్చిన తర్వాత,దీని ఆధారంగా చర్యలు తీసుకోనున్నట్లు స్పష్టం చేశారు.ఇందులో భాగంగానే మెడికల్ బోర్డు సహా కంపెనీకి నష్టం కలిగించే పనులు చేస్తున్న ఉద్యోగులు,ఇతరుల సమాచారాన్ని కంపెనీ విజిలెన్స్ విభాగానికి 9491144104 నెంబరులో లేదా %జఅస్త్రఏం౩ఎశ్రీఎఅఅవం.ఏశీఎ% మెయిల్కు ఆధారాలతో పంపించాలని సూచించారు. అక్రమార్కులపై కచ్చితమైన సమాచారాన్ని ఇచ్చే వారి వివరాలను గోప్యంగా ఉంచడం తో పాటు వారికి రూ.10 వేల ప్రోత్సాహక



బహుమతిని కూడా ఇవ్వాలని నిర్ణయించామన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి బుధవారం విజిలెన్స్ శాఖ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణి సంస్థలో అవినీతి అక్రమాలకు స్థానం లేదని, అక్రమార్కులపై విజిలెన్స్ శాఖ గట్టి నిఘాను ఉంచాలని,కార్మికులు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అవినీతిని అరికట్టడంలో సహకరించాలన్నారు.కారుణ్య ఉద్యోగ నియామక ప్రక్రియలో సింగరేణి ఉద్యోగులు అవినీతికి పాల్పడినట్లు తేలితే వారిని ఉద్యోగాల నుంచి తొలగిస్తామని, ఇతరులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తప్పుడు ధ్రువీకరణ పత్రాలు అందజేసి అన్ ఫిట్ అవుతున్న వారికి కంపెనీ ద్వారా లభించే టర్మినల్ బెనిఫిట్స్ నిలిపివేయడం జరుగుతుందని హెచ్చరించారు. అనారోగ్య కారణాలతో బాధపడే వారి కోసమే కారుణ్య నియామక ప్రక్రియ ను అమలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు.సింగరేణిలో ఏటా కోట్ల రూపాయల విలువైన కాంట్రాక్టు పనులు జరుగుతున్నాయి,వీటి నాణ్యత పైన కూడా విజిలెన్స్ నిఘాను పెట్టాలని సీఎండీ ఆదేశించారు.కాంట్రాక్టు పనుల్లో నాణ్యత పాటించని పక్షంలో సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు ఉంటాయని చెప్పారు. పకడ్బందీగా ఎక్స్ టర్నల్ పరీక్షల నిర్వహణ. ఫలితాల విడుదల చేసిన సింగరేణి సంస్థ చరిత్రలోనే తొలిసారిగా కంప్యూటర్ ఆధారిత ఉద్యోగ నియామక పరీక్షలను అత్యంత పారదర్శకంగా నిర్వహించిందని సీఎండీ ఎన్.బలరామ్ తెలిపారు. ఇందులో 272 ఎక్స్ టర్నల్ పోస్టుల ప్రొవిజినల్ మెరిట్ లిస్టును కూడా విడుదల చేసినట్లు పేర్కొన్నారు. త్వరలోనే మిగిలిన 327 పోస్టుల ఫలితాలను విడుదల చేయనున్నట్లు చెప్పారు.సింగరేణి ఆస్తుల పరిరక్షణకు హైడ్రా తరహా చర్యలుప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి ఆస్తులు క్వార్టర్లను పరిరక్షించడం అందరి బాధ్యత అని సీఎండీ ఎన్.బలరామ్ చెప్పారు. దీన్ని కాపాడుకోవడానికి ప్రతీ ఒక్క ఉద్యోగి కృషి చేయాలన్నారు. సింగరేణి ఆస్తులు,క్వార్టర్ల పరిరక్షణకు హైడ్రా తరహా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశంలో కొత్తగూడెం నుంచి జీఎం(విజిలెన్స్) ప్రసాదరావు,విజిలెన్స్ అధికారులు పాల్గొన్నారు.

# కుటుంబ సభ్యులు ఓకే వార్డులో ఉండాలి



**గ్రామీణ ఓటర్ జాబితా రూపకల్పనలో సహకరించాలి.**
**సెప్టెంబర్ 21 లోపు ఓటర్ జాబితాపై అభ్యంతరాలను ఎంపీడీఓలకు అందజేయాలి.**
**వార్డుల వారీగా తుది జాబితా సెప్టెంబర్ 28న ప్రచురణ.**
**రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం.**
**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.**

**అగ్నిధారన్యూస్,పెద్దపల్లి, సెప్టెంబర్ 18 :** గ్రామీణ ఓటర్ జాబితాను పకడ్బందీగా రూపొందించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ సంపూర్ణ సహకారం అందజేయాలని, ఓటరు జాబితా రూపకల్పనపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కోరారు. బుధవారం కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గ్రామీణ ఓటర్ల జాబితా రూపకల్పనపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గ్రామ పంచాయతీలకు 2వ సాధారణ ఎన్నికల నేపథ్యంలో గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా రూపకల్పనకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని, ఈ షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 13న గ్రామ పంచాయతీలలో వార్డుల వారీగా ఓటరు జాబితా సిద్ధం చేసి గ్రామ పంచాయతీ కార్యాలయాలలో ప్రదర్శించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో గల అభ్యంతరాలు, నూతన ఓటర్ నమోదు దరఖాస్తులను సెప్టెంబర్ 21 లోపు సంబంధిత మండలాల ఎంపీడీఓలకు లిఖిత పూర్వకంగా సమర్పించాలని, సెప్టెంబర్ 26 లోపు అభ్యంతరాలను పరిష్కరించి, సెప్టెంబర్ 28న తుది ఓటర్ జాబితా విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. సెప్టెంబర్ 19న మండల స్థాయిలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో గ్రామీణ ఓటర్ జాబితాపై సమావేశం నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. గ్రామీణ ఓటరు జాబితాలో ఉన్న అభ్యంతరాలు, నూతన ఓటరు నమోదుకు సెప్టెంబర్ 21 వరకు ఉన్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఒక కుటుంబంలోని సభ్యులందరికీ ఒకే వార్డులో ఓట్లు ఉండేలా కార్యాచరణ రూపొందించామని కలెక్టర్ ఆదేశించారు. గ్రామీణ ఓటరు జాబితా పకడ్బందీగా తయారు చేసేందుకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ సంపూర్ణ సహకారం అందజేయాలని, ఓటర్ జాబితా రూపకల్పనపై క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర భూచయ్య, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి శశి భూషణ్, భారాసా పార్టీ ప్రతినిధి ఉప్పు రాజ్ కుమార్, భాజాపా పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ పి.సంపత్ రావు, కాంగ్రెస్ పార్టీ రామగుండం ఇన్చార్జి ఆశ్ పాషా, సిపిఐ పార్టీ ప్రతినిధి టి. సదానందం, తెదేపా పార్టీ జిల్లా అధ్యక్షులు ఎ.తిరుపతి, సిపిఎం పార్టీ ప్రతినిధి ముత్యం రావు, బీఎస్పీ పార్టీ ప్రతినిధులు శారద రాజ నర్సింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యా ప్రమాణాలు మెరుగుపరచాలి



**ప్రధానోపాధ్యాయులు అధికారులతో సమీక్ష సమావేశం.**
**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**




**అగ్నిధారన్యూస్,పెద్దపల్లి, సెప్టెంబర్-18:** బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పాఠశాల విద్య పై ఓదెల మండల హెడ్ మాస్టర్ లతో సమీక్షించారు. ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. ఎఫ్.ఎల్.ఎన్. కార్యక్రమం అమలు, పాఠశాలలో విద్యార్థులు మానిటరింగ్, విద్యా బోధన విధానాలు, ప్రస్తుత విద్యా సంవత్సరం రూపొందించుకున్న లక్ష్యాలు మొదలగు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలకు ఉపాధ్యాయులు సకాలంలో చేరుకునేలా సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హెడ్ మాస్టర్ లకు సూచించారు. ఉపాధ్యాయులు పాఠశాలలకు ఆలస్యంగా హాజరవుతున్నారని ఎటువంటి ఫిర్యాదులు రావద్దని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులు రెగ్యులర్ గా హాజరు కావాలని, హాజరు తక్కువ ఉన్న విద్యార్థులపై శ్రద్ధ వహించి వారి ఇంటికి వెళ్ళి ఫాలో అప్ చేసే విధంగా చూడాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి ప్రతి విద్యార్థి పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి కనీస విద్య ప్రమాణాలు అందే దిశగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. పాఠ్యాంశాన్ని విద్యార్థులకు సులువుగా అర్థమయ్యే విధంగా బోధించాలని, పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి తెలుగు, ఆంగ్లంలో చదువడం, రాయడం, బేసిక్ మ్యాథ్స్ వంటి విద్య ప్రమాణాలు నేర్చుకునేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రావు, ఏ.ఎం.ఓ. డా.పిఎం షేక్, ఓదెల మండలంలోని పాఠశాలల హెడ్ మాస్టర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు క్వాటర్స్ కేటాయింపు కొరకు కౌన్సిలింగ్.



**అగ్నిధార(రామగిరి మండలం):** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామగుండం అర్జీ త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు గారి ఆదేశాల మేరకు రామగుండం అర్జీ త్రీ అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సెంటినరీ కాలనీలో గల క్వార్టర్ల కేటాయింపు కొరకు రామగిరి మండలం అర్జీ త్రీ పరిధిలో గల సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో క్వార్టర్ల కేటాయింపు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. మొత్తము 207 ఖాళీ క్వార్టర్లు ఉండగా,ఫ్రెష్ అలాట్మెంట్,చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కొరకు 71 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా,30 మంది ఉద్యోగులు హాజరై 27 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు.వారికి త్వరలోనే అలాట్మెంట్ లెటర్స్ ఇస్తామని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఎస్వోటుజియం బండి సత్యనారాయణ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం,గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రారెడ్డి,కోట రవీందర్ రెడ్డి,డివై.పి.ఎం. గుర్రం శ్రీహరి,క్వార్టర్ల విభాగం సిబ్బంది మహేందర్,సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎస్ఎంఈ కొత్త పాలసీతో సామాజిక న్యాయం

**హైదరాబాద్ :** ఎంఎస్ఎంఈ కొత్త పాలసీ లో సామాజిక న్యాయం చేకూరుతుంది. దశల వారీగ ఎంఎస్ఎంఈ పెండింగ్ సబ్సిడీ నిధులు విడుదల చేస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం జరిగిన ఎంఎస్ఎంఈ భేటీలో అయన పాల్గోన్నారు. భట్టి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర చరిత్రలోనే ప్రత్యేకంగా ఎంఎస్ఎంఈ పాలసీ లేదు.. ఇది మొదటిసారి ఓ చరిత్ర. ఎంఎస్ఎంఈ ల సమగ్ర అభివృద్ధికి కొత్త పాలసీ లో అన్ని అంశాలను పొందుపరిచారు? పాలసీ అద్భుతంగా ఉంది. రాష్ట్ర , ఎంఎస్ఎంఈ ల అభివృద్ధికి కొత్త పాలసీ దోహదపడుతుందని అన్నారు. ఎంఎస్ఎంఈ లను అభివృద్ధి చేయాలని మా నాయకుడు రాహుల్ గాంధీ హైదరాబాద్తాజ్ డెక్కన్ హోటల్ లో సమావేశంలో దిశ నిర్దేశం చేశారు. సీఎం కొత్త పాలసీ తెచ్చారు. ఎంఎస్ఎంఈ కంపెనీ ల్లో టేక్ ఓవర్ ప్రమాదం లేదు. రాష్ట్రంలో కొత్త ఆవిష్కరణల కోసం మంత్రి శ్రీధర్ బాబు నిత్యం శ్రమిస్తున్నారని అన్నారు.

## గురుకులం నుంచి ముగ్గురు విద్యార్థులు అదృశ్యం

**నల్గోండ :** నల్లగొండ జిల్లా పరిధిలోని దేవరకొండ మైనారిటీ గురుకుల పాఠశాల హాస్టల్ విద్యార్థుల మిస్సింగ్ కలకలం రేపింది. పాఠశాలకు చెందిన ముగ్గురు పదో తరగతి విద్యార్థులు మంగళవారం నుండి కనబడకుండా పోయారు. దాంతో.. పాఠశాల నిర్వాహకులు పోలీసులకు పిర్యాదు చేశారు. విద్యార్దుల మిస్సింగ్ పై పేరెంట్స్, పాఠశాల నిర్వాహకులు ఆందోళన చెందుతున్నారు. కాగా.. పాఠశాల సిబ్బంది వేధింపుల కారణంగా తమ పిల్లలు పారిపోయారని తల్లితండ్రులు ఆరోపిస్తున్నారు. ఘటనకు పాఠశాల నిర్వాహకులే భాధ్యత వహించాలని అంటున్నారు. ఇక విద్యార్థుల మిస్సింగ్ ను సీరియస్ గా తీసుకున్న పోలిసులు.. వారి కోసం రెండు, మూడు బృందాలుగా గాలిస్తున్నారు.

## చత్తీస్-ఘడ్‌లోని ఓ పోలీస్ క్యాంప్‌లో కాల్పుల కలకలం

**బీజాపూర్ :** చత్తీస్ ఘడ్ రాష్ట్రం బలరాంపూర్ జిల్లాలోని ఒక పోలీసు క్యాంపులో కాల్పులు కలకలం రేపాయి. బలరాంపూర్ జిల్లాలోని భూతాహి పోలీస్ క్యాంపులో తోటి జవాన్లపై ఒక జవాను కాల్పులు జరిపాడు. కాల్పుల్లో ఇద్దరు జవాన్లు మృతి చెందారు. మరొక జవాన్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. గాయాల పాలైన జవాన్ ను ఆసుపత్రికి తరలించారు. కాల్పుల ఘటనను జిల్లా ఎస్పీ రాజేష్ అగర్వాల్ ధృవీకరించారు

## మరో వివాదంలో కోదాడ మాజీ ఎమ్మెల్యే

**కోదాడ :** సూర్యాపేట జిల్లా, కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మరో వివాదంలో ఇరుక్కున్నారు. వరద బాధితులను పరామర్శిస్తూ.. ప్రజల్లో క్రేజ్ కొట్టేయాలనుకుంటే ఆయన చేసిన అతి అభాసుపాలు చేసింది. వరద బాధితులకు ఫోటోల ముందు ఎలా ఫోజులియ్యాలో ట్రైనింగ్ ఇస్తూ అడ్డంగా బుక్కైపోయాడు బొల్లం. తన పర్యటన ద్వారా అధికార పార్టీ నేతల బెండు తీస్తారనుకుంటే.. వరద బాధితుల దగ్గర ఓవర్ యాక్టింగ్ చేసి ఆయనే బెండై పోయాడు. ఇప్పుడీ వీడియోను ప్రత్యర్థులు అయిన అధికార పార్టీ నేతలు సోషల్ మీడియాలో వైరల్ చేస్తుండడంతో.. బొల్లం మల్లయ్య పై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. కాగా.. ఈ పరిణామంతో ప్రజల్లో సానుభూతి రాకపోగా.. బొల్లం కు కొత్త సమస్యను తెచ్చిపెట్టినట్టయ్యింది..

## ఆవుల రవాణాను అడ్డుకున్న భజరంగ్ దళ్

**సూర్యాపేట :** హుజుర్ నగర్ పట్టణంలోని సీతారామ్ నగర్ లో ఓ వ్యక్తి ద్వారా కోదాడ పట్టణానికి చెందిన వ్యక్తి పది అవు దూడలను కొనుగోలు చేసారు. వీటిని బొలెరో వాహనం లో విచక్ష రహితంగా కాళ్ళను తాళ్లతో కట్టి తరలిస్తుండగా బజరంగ్ దళ్ సభ్యులు పట్టుకున్నారు. ఆవు దూడలను మున్సిపాలిటీలో ఉంచారు. పోలీసులకు సమాచారం అందించారు. ఈ సందర్భంగా బజరంగ్ దళ్ సభ్యులు శివ మాట్లాడుతూ గతంలో కూడా చాలా సార్లు గోవులను పట్టుకొని గో శాలకు తరలించడం జరిగింది. హుజుర్ నగర్ పట్టణంలో బొలెరో వాహనంకి చుట్టూ పట్టాలు కట్టి గుట్టు చప్పుడు కాకుండా ఆవు దూడలకు తరలిస్తున్నారు. వాహనం మీద డౌట్ వచ్చి అపి చూడగా అందులో దూడలు కనిపించాయి. డ్రైవర్ ను అడగక పొంతన లేని సమాధానం చెప్పడంతో పోలీసులు సమాధానం ఇవ్వడం జరిగింది. పోలీసులు వచ్చి ఆవు దూడలను మున్సిపల్ ఆఫీస్ లో దించి వాహనం ను పోలీస్ స్టేషన్ కి తరలించారు. గతంలో చాలా సార్లు ఆవులను కొనేవాళ్ళకి చెప్పడం జరిగింది. బోలోరో వాహనం లో 10 ఆవు దూడలను తరలించారు. అవి ఊపిరి ఆడక ఇబ్బంది పడుతున్నాయి. తాళ్లతో కట్టివేయడం వల్ల కాళ్ళు వాపుకి గురైయని అన్నారు.

## బాలిక విద్యాలయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి

**నాగార్జునసాగర్ :** తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని పరిశీలించిన నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయ వీర్ రెడ్డి.. అనంతరం పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేసి వారి సమస్యల గురించి అడిగిన ఎమ్మెల్యే... ఈ సందర్భంగా మండల కేంద్రంలోని నూతనంగా నిర్మిస్తున్న కేజీబీవీ పాఠశాల నూతన భవన నిర్మాణాన్ని విద్యాశాఖ అధికారులు, స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు.. ఈ సందర్భంగా భవన నిర్మాణ పనుల గురించి సంబంధిత ఆఇ తో ఫోన్లో మాట్లాడి పాఠశాల భవనాన్ని వచ్చే నెల రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు.. అదేవిధంగా నిర్మాణానికి సంబంధించిన పనులను సంబంధిత ఏఈ నిరంతరం పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు..



# స్పై ఏజెంట్ నదియా వస్తోంది

"నువ్వు ఎవరన్నది అబద్ధం. ఇప్పుడు నువ్వు ఒక సిటాడెల్" అంటూ గతేడాది 'సిటాడెల్' అనే హాలీవుడ్ వెబ్‌సిరీస్‌తో సినీప్రియుల్ని మెప్పించింది కథానాయిక ప్రియాంక చోప్రా. రిచర్డ్ మ్యాడెన్ కీలక పాత్ర పోషించారు. స్పై యాక్షన్ థ్రిల్లర్‌గా జోష్ అపెల్బమ్, బ్రెయాన్ ఓహ్ తెరకెక్కించిన ఈ సిరీస్‌లో తన యాక్షన్ సన్నివేశాలతో అందరి దృష్టినీ ఆకర్షించిందీమె. ప్రజలందరి సంరక్షణే బాధ్యతగా ఏర్పాటైన సిటాడెల్ అనే స్పై ఏజెన్సీని నాశనం చేసి ప్రపంచ దేశాలను తమ గుప్పిట్లో పెట్టుకోవాలని చూస్తున్న 'మాంటికోర్' అనే స్పై సంస్థను ఎలా అడ్డుకున్నారనేది ఇందులో చూపించారు. రుస్సో బ్రదర్స్ నిర్మించిన ఈ సిరీస్‌కు సీక్వెల్‌గా 'సిటాడెల్ 2'ను తీర్చిదిద్దుతున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ సిరీస్ చిత్రీకరణను ప్రారంభించింది ప్రియాంక. 'హలో సిటాడెల్' అనే వ్యాఖ్యతో ఈ విషయాన్ని సామాజిక మాధ్యమాల వేదికగా అభిమానులతో పంచుకుందామె. ఇందులో నదియా సిన్ అనే స్పై ఏజెంట్‌గా కనిపించనుంది. ప్రస్తుతం 'ది బ్లఫ్'తో బిజీగా ఉంది ప్రియాంక.




# స్టన్నింగ్‌గా ఉపేంద్ర యూఐ లుక్

తెలుగు ప్రేక్షకులకు ఇంట్రడక్షన్ అవసరం లేని కన్నడ స్టార్ యాక్టర్ ఉపేంద్ర ఈ మల్టీ టాలెంటెడ్ యాక్టర్ ప్రస్తుతం పాన్ ఇండియా బ్యాక్ డ్రాప్‌లో 'యూఐ' సినిమా చేస్తున్నాడని తెలిసిందే. మనోహరన్-శ్రీకాంత్ కేపి సంయుక్తంగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదల చేసిన సౌండ్ ఆఫ్ యూఐ సినిమా ఎలాంటి థీమ్‌తో ఉండబోతుందో హింట్ ఇచ్చేసింది. మేకర్స్ ముందుగా ప్రకటించిన ప్రకారం ఉపేంద్ర పుట్టినరోజు సందర్భంగా ఫస్ట్ లుక్ విడుదల చేశారు. ఉపేంద్ర అశ్వంపై యుద్ధవీరుడిలా కనిపిస్తున్న లుక్ గూస్ బంప్స్ తెప్పిస్తూ సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తోంది. నిబంధనలను నిర్వచిస్తూ ఓ వెలుగు వెలిగిన రియల్ స్టార్ ఉపేంద్రకు హృదయపూర్వక పుట్టిన రోజు శుభాకాంక్షలు. మేకింగ్‌లో హిస్టరీ. సినిమాను మరోసారి పునర్నిర్వచించేందుకు ఉపేంద్ర ఈ అక్టోబర్‌లో కీర్తి మార్గంలో రాబోతున్నాడంటూ ట్వీట్ చేశారు మేకర్స్. పాన్ ఇండియా బాక్సాఫీస్‌పై దండయాత్ర చేయాలని గట్టిగానే ఫిక్సయినట్టు తాజా లుక్ చెప్పకనే చెబుతోంది. బర్త్ డే సందర్భంగా సాయంత్రం 5:04 గంటలకు యూఐ మేకింగ్ వీడియోను విడుదల చేయనున్నట్టు కూడా ప్రకటించారు. ఈ చిత్రంలో రీష్మా నానయ్య ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీకి కాంతార ఫేమ్ అజనీష్ లోక్‌నాథ్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ చిత్రాన్ని ఉపేంద్ర టీం కన్నడ, తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల చేయనుంది. యూఐ అనౌన్స్‌మెంట్ వీడియో నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. ఈ మూవీని లహరి ఫిలిమ్స్, వీనస్ ఎంటర్‌టైనర్స్ సంయుక్త నిర్మాణంలో తెరకెక్కిస్తున్నారు.



# స్టైలిష్‌గా సంగీత్ శోభన్ మ్యాడ్ స్క్వేర్ లుక్..

సంగీత్ శోభన్, నార్నే నితిన్, రామ్ నితిన్ లీడ్ రోల్స్‌లో నటించిన చిత్రం మ్యాడ్ యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ మూవీకి సీక్వెల్ మ్యాడ్ స్క్వేర్ వస్తుందని తెలిసిందే. మేకర్స్ ముందుగా ప్రకటించిన ప్రకారం ఫస్ట్ లుక్ విడుదల చేశారు. ఫస్ట్ లుక్‌లో సంగీత్ శోభన్, నార్నే నితిన్, రామ్ నితిన్ చొక్కా, లుంగీలో స్టైలిష్‌గా కనిపిస్తూ..బాయ్స్ మ్యాడ్ మ్యాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో తిరిగొస్తున్నట్టు ఫస్ట్ లుక్ చెప్పకనే చెబుతోంది. ఈ మూవీ ఫస్ట్ సింగిల్‌ను సెప్టెంబర్ 20న విడుదల చేస్తున్నట్టు తెలియజేశారు. సీక్వెల్‌కు కూడా కల్యాణ్ శంకర్ దర్శకత్వం వహిస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఫస్ట్ పార్టులో శ్రీగౌరి ప్రియా రెడ్డి, అనంతికా సనిల్‌కుమార్, గోపికా ఉద్యన్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటించగా.. మరి సీక్వెల్‌లో ఎవరెవరు సందడి చేయబోతున్నారనేది ప్రస్తుతానికి సస్పెన్స్ నెలకొంది. ఈ చిత్రాన్ని నాగవంశీ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై హారికా సూర్యదేవర, సాయి సౌజన్య సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నాడు.



# తారక్ కామెంట్స్ వైరల్

గ్లోబర్ స్టార్ జూనియర్ ఎన్టీఆర్ టైటిల్ రోల్ పోషిస్తున్న చిత్రం దేవర. పాన్ ఇండియా బ్యాక్ డ్రాప్‌లో కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్న దేవర రెండు పార్టులుగా తెరకెక్కుతుండగా.. దేవర పార్టు 1 సెప్టెంబర్ 27న థియేటర్లలో ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది టీం. దేవర ప్రమోషన్స్‌లో భాగంగా చెన్నైలో సందడి చేసింది తారక్ అండ్ టీం. ఈ సందర్భంగా జూనియర్ ఎన్టీఆర్ మాట్లాడుతూ.. తెలుగు సినీ పరిశ్రమకు చెన్నై స్టెపింగ్ స్టోన్‌లాంటిది. చెన్నైతో సంబంధం లేకుండా ఏ సినిమా ప్రమోషన్స్ కూడా ఉండదు. మనం భాషాపరంగా మాత్రమే విభజించబడ్డాం. కానీ సినిమాల పరంగా మాత్రం కాదు. మనమంతా సినిమా అనే పదంతో కలిసి ఉంటామంటూ చెప్పుకొచ్చాడు తారక్. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. మేకర్స్ ఇప్పటికే దేవర నుంచి విడుదల చేసిన సాంగ్స్, ట్రైలర్‌తో అనిరుధ్ బీజీఎం లెవల్స్ సినిమాను మరో లెవల్‌కు తీసుకెళ్లడం గ్యారంటీ అని చెప్పకనే చెబుతున్నాయి. ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు నాలుగు కట్స్‌తోయూ/ఏ సర్టిఫికెట్‌ను జారీ చేసినట్టు సమాచారం. ఈ మూవీలో బాలీవుడ్ యాక్టర్ సైఫ్ అలీఖాన్ భైరగా నటిస్తుండగా.. విలక్షణ నటుడు ప్రకాశ్ రాజ్, మలయాళ యాక్టర్ షైన్ టామ్ ఛాకో, శ్రీకాంత్, మురళీ శర్మ, హిమజ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్లపై సుధాకర్ మిక్కిలినేని, కొసరాజు హరికృష్ణ, కల్యాణ్ రామ్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. అసలెవరు వాళ్లంతా.. కులం లేదు.. మతం లేదు.. భయమే లేదు.. ధైర్యం తప్ప ఏమీ తెలియని కళ్లల్లో మొదటిసారి భయం పొరలు కమ్ముకున్నాయి..చాలా పెద్ద కథ సామి.. రక్తంతో సముద్రమే ఎరుపెక్కిన కథ.. మా దేవర కథ.. అంటూ సాగుతున్న దేవర ట్రైలర్ సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తోంది.

# కాబోయే వరుడుపై క్లారిటీ మెయిన్

నిన్న మొన్నటిదాకా ఆదిత్య రాయ్ కపూర్‌తో చెట్టాపట్టాలేసుకుని తిరిగిన అనన్య పాండే.. ఇప్పుడు అతనికి కటీఫ్ చెప్పేశారు. నెక్ట్స్ సమ్ థింగ్ సమ్‌థింగ్ మొదలైందంటూ మాటలు వినిపిస్తున్నా, దాని గురించి మాత్రం గప్‌చుప్‌గానే ఉంటున్నారు.కానీ, కాబోయే వరుడు ఎలా ఉండాలనే విషయం మీద క్లారిటీ మెయిన్ అంటున్నారు ఈ బ్యూటీ. అనన్య పాండే ఇప్పుడు ప్రేమలో ఉన్నారా? లేదా నార్త్ లో ఇదో పెద్ద డిస్కషన్.నిన్న మొన్నటిదాకా ఆదిత్య రాయ్ కపూర్‌తో చెట్టాపట్టాలేసుకుని తిరిగిన అనన్య పాండే.. ఇప్పుడు అతనికి కటీఫ్ చెప్పేశారు. నెక్ట్స్ సమ్ థింగ్ సమ్‌థింగ్ మొదలైందంటూ మాటలు వినిపిస్తున్నా, దాని గురించి మాత్రం గప్‌చుప్‌గానే ఉంటున్నారు.కానీ, కాబోయే వరుడు ఎలా ఉండాలనే విషయం మీద క్లారిటీ మెయిన్ అంటున్నారు ఈ బ్యూటీ. అనన్య పాండే ఇప్పుడు ప్రేమలో ఉన్నారా? లేదా? నార్త్ లో ఇదో పెద్ద డిస్కషన్. ఆ మధ్య ఆదిత్య రాయ్ కపూర్‌తో వెకేషన్లకు, పార్టీలకు యమాగా హాజరైన ఈ బ్యూటీ...ఈ మధ్య కటీఫ్ చెప్పేశారు. ఈ గ్యాప్‌లో కొత్త జోడీని వెతుక్కున్నారనే మాటలూ లేకపోలేదు. కొత్త బోయ్‌ఫ్రెండ్ సంగతి చెప్మా అంటే హుష్.. గప్‌చుప్ అంటున్నారు. కానీ, క్వాలిటీస్ లిస్టు మాత్రం ప్రిపేర్ చేసేశానని చెబుతున్నారు. ఇప్పుడున్న ట్రెండ్‌లో అమ్మాయిల మనసు, వాళ్ల కెరీర్ గోల్స్ అర్థం చేసుకుని సపోర్ట్ చేసే అబ్బాయిలు చాలా అరుదుగా కనిపిస్తున్నారన్నారు అనన్య. తన లిస్టులో ఫస్ట్ క్వాలిటీ ఇదేనని చెప్పారు. నిత్యం షూటింగులతో, పనితో అలసిపోయినప్పుడు, ఇంటికొస్తే హాయిగా మాట్లాడుతూ నవ్విస్తూ ఉండే అబ్బాయిలను ఏ అమ్మాయి మాత్రం ఇష్టపడదు చెప్పండి... అంటూ తన లిస్టులో సెకండ్ క్వాలిటీని చెప్పకనే చెప్పేశారు ఈ బ్యూటీ. సో అనన్యతో రిలేషన్‌షిప్ కంటిన్యూ కావాలంటే ఈ బేసిక్ లక్షణాలు ఉండాల్సిందే మరి..!



Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com